# డా॥ మర్రి చెన్నారెడ్డి 61వ జన్మదిన మహోత్సవ

## సన్మాన సంచిక

కల్యాణ మహోత్సవం



తాడేపల్లిగూడెం

5-2-1979

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



Maa Anand Mai

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# డాక్టరు మర్రి చెన్నారెడ్డి
# 61 వ జన్మదిన మహోత్సవ సన్మాన సంచిక

తాడేపల్లిగూడెం
5 ఫిబ్రవరి 1979

ప్రకాశకులు :
ఆహ్వాన సంఘము

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# చెన్నారెడ్డి దంపతులకు కళాత్మకముగా నిర్మించిన ద్వారముల నుండి సుస్వాగతము

1. బహుభాషా ప్రవీణ
2. ఆత్మబంధువు
3. స్నేహపాత్రుడు
4. ప్రేమపాత్రుడు
5. విద్యావేత్త
6. దైవభక్తా
7. పట్టు విడువని
8. మఱ్ఱివలెనీడనిచ్చు
9. చెన్నారెడ్డి దంపతులకు
10. సాహసవంతుడు
11. ధైర్యవంతుడు
12. అఖిల సంతోషి
13. ఆనందమయి భక్తా
14. ఆత్మవంతుడు
15. మహాపురుషుల ఆశీర్వచనములు పొందిన
16. బహుముఖ ప్రజ్ఞాశాలి
17. తలచినది సాధించు
18. ఆపత్‌బాంధవుడు
19. ఆలోచన అమలుపరచాలి
20. చిరంజీవి చెన్నారెడ్డికి
21. అభయమిచ్చు
22 ప్రజాస్వామ్యవాది
23 ఆత్మశక్తిగల
24. యోగాభిమాని
25 సంస్కృతాభిమాని
26. సంస్కారంగల నీకు
27. భారతీయ సంస్కృతాభిమాని
28. కళాభిమాని
29. షష్ఠిపూర్తి చేసుకొన్న




30. పునర్జన్మ లభించిన
31. 61వ జన్మదిన సందర్భమున
32. వాక్చాతుర్యముగల
33. గాంధేయవాది
34. కష్టజీవి
35. ఆత్మాభిమాని
36. నమ్మినవాని రక్షించే
37. గుండెలేని
38. పిరికిలేని [redacted] నీకు
39. గుండెలేని
40. హృదయంగల
41. పిరికిలేని [redacted] నీకు
42. రాజకీయ చతురుడైన
43. పరిపాలనా దక్ష
44. మానవతావాది
45. వాక్చాతుర్యముగల
46. ఉపన్యాస
47. ప్రతిభాశాలి
48. నిర్మొహమాటి
49. దృఢ సంకల్పి
50. మానవ హృదయా
51. పటేల్ వంటి
52. కళా పిపాసి
53. స్వాతంత్ర్య సమరయోధుడా
54. ఆత్మబంధువు
55. నిస్వార్థ ప్రజాసేవకుడు
56. ఉత్తమ దేశసేవకుడు
57. విద్యా ప్రదాత
58. డాక్టరు
59. ఆరుకోట్ల ఆంధ్రులకు ఆశాభాస్కరుడు
60. గుండెలేని నీకు
61. పిరికిలేని [redacted] నీకు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ముందు మాట

ఆరుకోట్ల ఆంధ్రుల ఏకైక నాయకుడుగా అలరారుతున్న మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారి జీవితం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ఉత్తేజాన్ని కలుగజేస్తున్నది. అందుకే ఆయన షష్ఠి పూర్తి మహోత్సవాన్ని ఆంధ్రదేశం అత్యంత వైభవంగా జరుపుకున్నది.

డాక్టరు చెన్నారెడ్డిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. గడచిన నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవకు అంకితమై, వివిధ రంగాలలో విశిష్టమైన సేవలను చేసి, అటు యువకులకు, ఇటు పెద్దలకు కూడా ఆయన ఆదర్శప్రాయులైనారు. అందుచేతనే మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారి 61 వ జన్మదిన మహోత్సవాన్ని పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రత్యేకించి జరుపుకొనడం జరుగుచున్నది. ఈ సందర్భంలో డాక్టరు చెన్నారెడ్డిగారు ప్రజలకు చేసిన, చేస్తున్న అపారమైన సేవలకు చిహ్నంగా, చంద్రునికొక నూలుపోగు చందంగా ఆహ్వాన సంఘం ఈ సన్మాన సంచికను ప్రచురించింది.

ఈ సంచికను రూపొందించడంలో సహాయపడిన రచయితలకు, పెద్దలకు, ముద్రాపకులకు మా కృతజ్ఞతాభివందనములు.

తాడేపల్లిగూడెం
5–2–1979

ఆహ్వాన సంఘం

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



తాడేపల్లిగూడెంలో గౌ॥ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి
షష్టిపూర్తి సన్మానసభలో శ్రీ మర్రి చెన్నారెడ్డికి
మెమెంటో
శ్రీ మూర్తిరాజుగారు అందజేస్తున్న దృశ్యం

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



← సావనీరు ఆవిష్కరించిన గౌ॥ శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారు. సావనీరును గౌ॥ ముఖ్య మంత్రి చెన్నారెడ్డిగారికి అందజేస్తున్న దృశ్యం.

గౌ॥ ముఖ్యమంత్రి దంపతులతో కలసి విందారగిస్తున్న శ్రీ మూర్తిరాజు →





← గౌ॥ ముఖ్యమంత్రి దంపతులతో శ్రీ మూర్తిరాజు దంపతులు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

# డా॥ మర్రి చెన్నారెడ్డి గారికి

షష్ఠిపూర్తి సందర్భంలో

సమర్పించు

# సన్మానపత్రం

*సమగ్రాంధ్ర సౌభాగ్యజ్యోతీ !*

స్వాతంత్ర్య సమర యోధుడవై, సకల జన కల్యాణ దీక్షా పరాయణుడవై, అరవై వసంతాల సేవా సౌరభాలతో వెలుగొందే నవచైతన్య జ్యోతి నీవు. దైవానుగ్రహోపేతుడవై, దీనజన సేవాపునీతుడవై నేడు ఆరు కోట్ల తెలుగు ప్రజల ఆశాభాస్కరుడవైనావు. నీ కివే మా ప్రేమాంజలులు.

*ప్రగతిపథ ప్రజారథ సారథీ !*

రాజకీయ వాదాలకు అతీతమైన సంపూర్ణ ప్రగతివాదివి నీవు. ప్రజా సమస్యలను అవగాహన చేసుకొనుటలో, సర్వతోముఖ ప్రజా సంక్షేమ సాధనలో నీకు నీవే సాటి. సమీచీన సంప్రదాయాన్ని సంరక్షిస్తూ అర్వాచీన శాస్త్రీయ అభ్యుదయ సృష్టిచేయగల ప్రయోగయోగాత్ముడవు నీవు. మా శివంకర, శుభంకర షష్ఠిపూర్తి నమోవాకాలు నీకు.

*నిత్య చైతన్య వేణుగానలోలా !*

మహితమానవతా భావోద్దీప్తమైన నవసమాజ నిర్మాణంలో, నీ జీవిత సర్వస్వాన్ని ధారవోస్తున్న క్రాంతికాముక తపస్వీ ! నీ నిరంతర చైత్ర జైత్రయాత్రలో వేవేల విజయ వసంతాలు శోభిల్లుగాక !

ఇట్లు,

తాడేపల్లి గూడెం.
5-2-1979.

సి. హెచ్. వి. పి. మూర్తిరాజు, ఎం. ఎల్. ఎ.
ఆహ్వాన సంఘ అధ్యక్షులు.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



తాడేపల్లిగూడెంలో గౌ॥ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి సన్మానసభలో. శ్రీమతి చెన్నారెడ్డిగారికి మెమెంటో
అందజేస్తున్న మూర్తిరాజుగారు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



# దీనజనోద్ధారకులు



వెలగల భాస్కర రెడ్డి
ఆహ్వానసంఘం

ఈ విశాల విశ్వంలోని సకల చరాచర జీవరాసులలో ఉత్తమమైనది మానవజన్మ. కోటాను కోట్ల మానవ రూపాలలో ఎన్నో మార్పులు, అంతకుమించి, వారి వారి మనస్తత్వాలలో మరెంతో మార్పు. భిన్న రూపాలలో విభిన్న మనస్తత్వాల పరంపరలు. అర్థం ఒక రిది, పరమార్థం మరొకరిది. కొందరి జీవితం లోక కళ్యాణానికే అంకితమై పోతుంది. తన, పర అనే తారతమ్యం లేకుండా, ఇది వుంది, అది లేదు అనే భావన రాకుండా, సర్వమానవ సమానత్వం కోసం, అనుక్షణం ఆరాటపడుతూనే వుంటారు. అట్టివారు మహాత్ములై, ధృవతారలై ఆచంద్రతారార్కము శాశ్వితులై, మానవ హృదయ మందిరాలలో నిలచి వుంటారు.

అట్టివారి కోవకు చెందినవారే మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టరు శ్రీ మర్రి చెన్నా రెడ్డిగారు, మన ప్రియతమ నాయకులు శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజుగారు.

ఉన్నత రెడ్డి కుటుంబములో 1919 వ సంవత్సరములో శ్రీ చెన్నా రెడ్డిగారు జన్మించారు. అదే సంవత్సరం ఉత్తమ క్షత్రియ కుటుంబంలో శ్రీ మూర్తిరాజుగారు జన్మించారు. చిన్ననాటినుండి ఇరువురి భావాలు ఒక్కటే! దేశ సేవకు అంకితమై పోవాలనే ఆరాటం !!

స్వచ్ఛమైనవన్నీ పాలనీనమ్మే ఉదార స్వభావులైన భారతీయుల మంచితనాన్ని వంచనతో జయించి పాలించిన, శ్వేత జాతీయుల అధికార దురహంకారం సమూలంగా సర్వనాశనం చేయాలని సాగించిన ఆనాటి భారత స్వాతంత్ర్య సమర రంగాన వీర కిశోరములై నిలచి, తుపాకీ గుండ్లకు గుండెలనే ఎదురుగా నిల్పి, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడినవారిలో మన రెడ్డి గారు, రాజుగారు సమఉజ్జీలే !

వ్యక్తిగతంగా సర్వస్వతంత్రులై, స్వంత భావాలతో, యితరుల క్షేమం కోసమే తమకున్న సమయాన్ని వెచ్చించడంలో ఇరువురూ సమానులే. అతి ప్రాచీనమైన భారతీయ సంస్కృతిపై గల వీరి అభిమానము, లలిత కళలపై గల ఆదరము ఎంతో ప్రశంసనీయము.

సృష్టిలో తీయనైనది స్నేహం. ఆ స్నేహాన్ని గౌరవించి దేనికీ వెనుకాడని స్నేహపాత్రులు, పవిత్ర ప్రేమమూర్తులు!

ఓర్పు భూమాత నైజం. మార్పు మానవ నైజం. నేర్పు కాల నైజం. వీటిని పూర్తిగా అవగాహన చేసుకొని సమాజ శ్రేయస్సుకు మరో సరిక్రొత్త మార్గం అన్వేషించాలనే యిరువురి తపన !!

'తన కోపమే తన శత్రువు, తన శాంతమే తనకు రక్ష' అన్నట్లు మాయదారి కోపం ఎంత తొందరగా వస్తుందో, అంతకంటే తొందరగా మాయమైపోతుంది ఆ యిరువురిలోనూ. నిష్కల్మష హృదయంతో తమను నమ్మినవారలను ఎట్టి ఆపదలు రాకుండా కాపాడుటకు ఎట్టి పరిస్థితులలోనైనా వెనుకంజ వేయని ధీరోదాత్తులు. నోటితో నవ్వుతూ, నొసలతో వెక్కిరించే వ్యతిరేకులకు, అసత్యవాదులకు వీరంటే సింహస్వప్నం !

కొండ విరిగి మీదపడినా, కాలమే కాలనాగై కరచినా, చలించక, తమ అండజేరిన పీడిత ప్రజానీకానికి ఎట్టి ఆపదలు రాకుండా కంటికి రెప్పలా కాపాడుటలో యిరువురి మనస్సు ఒక్కటే !

మాటలు చెప్పి మోసం చేయటం ఏనాడూ లేదు. ఎన్ని కష్టాలైనా సునాయాసంగా భరించి చెప్పిన మాటకే కట్టుబడి, అన్నమాట అమలు జరిపే స్వభావం చిన్ననాటి నుండి వెన్నతో పెట్టిన విద్యగా గలవారు. తమ వల్ల జరుగలేని పనులకు ఆశలు కల్పించి, కల్లబొల్లి మాటలతో కాలయాపన చేసి, ఇతరులను వంచించటం అంటే వారలకు పరమ అసహ్యం.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ఈ జగత్తు యావత్తు అతీతమైన దైవిక శక్తి ఆధారంతోనే నడుస్తుందని, దైవచింతనగలవారగుటవల్లనే ఎల్లప్పుడు వారలకు ఆ దైవశక్తితోడై, ఆశ్రితుల మేలులో పాలు పంచుకునే అదృష్టాన్ని కలుగజేస్తూ వుంది. ఎవరు ఏది చెప్పినా, మంచి మనస్సుతో నమ్మే భోళాభోళీ మనస్తత్వం గలవారు. మీదు మిక్కిలి పాప భీతి కలవారు.

మహాత్ముని అడుగుజాడలలో నడిచే స్వచ్ఛంద సేవకులు, విద్యాభిమానులు. భారతదేశ జనాభాలో విద్యార్థికుల శాతం పెంచాలనే సత్సంకల్పంతో, పట్టణాలలో, పల్లెలలో గురుకుల విద్య, యోగవిద్య, దేశీయ వైద్యము మెరుగుపర్చాలని, ఎన్నెన్నో నూతన పద్ధతులను అమలు జరిపించుతున్న విద్యాదాతలు వారిరువురూ. విద్యలేనివాడు వింత పశువనీ, ప్రతిఒక్కరూ విద్యను అభ్యసించాలనిఅనేక విద్యాసంస్థలను స్థాపించిన ఉత్తములు, త్యాగమూర్తులు.

అన్నపూర్ణ అని పేరుగాంచిన ఈదేశంలో ఒక్కరూ అన్నార్తులై అలమటించరాదని ఆశించే అన్నదాతలు!

పూజ్య గాంధీజీ, నెహ్రూజీ, పటేల్‌ల ఆదర్శ జీవితం అంటే అమితమైన గౌరవం. గ్రామాల అభివృద్ధియే జాతి సౌభాగ్యానికి సోపానమని నమ్మి, శక్తివంచన లేకుండా అటు కార్మిక సోదరులకు, ఇటు కర్షక సోదరులకు చేదోడువాదోడుగా వుండి అవసరమైతే నిద్రాహారములు వీడి, నిజమైన మానవతా హృదయంతో, జాతి పురోగమనానికి అహోరాత్రులు పాటుపడే స్వచ్ఛంద సేవాతత్పరులు, ప్రేమపాత్రులు, దేశాభిమానులు, త్యాగమూర్తులు, ఆదర్శవంతులు వారిరువురూ.

ప్రతినిత్యం తెల్లవారుఝామున లేచి, ఆసనాలు వేసి, పవిత్ర హృదయంతో లోకకళ్యాణానికి దైవపూజ చేసిన తరువాతనే తమకున్న కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

పుట్టిన ప్రతి వ్యక్తీ, ఏదో ఒక ఆశతో జీవిస్తూ వుంటాడు. ఆ ఆశతోనే అవధులులేని సంసార సాగరంలో తూలి తాళి సాగేనావలో గమ్యం చేరాలనే ఆరాటంతోనే పయనిస్తూవుంటాడు. అదేమి చిత్రమోగాని, వీరిరువురూ కారణజన్ములై వుంటారు కాబోలు, తమ స్వంత పనులుగాని, తమ సంసార సుఖములను గాని, ఎంతమాత్రం ఆశించకుండా నిరంతర సత్యాన్వేషణలో, పరోపకార చింతనలోనే జీవిస్తూ వుంటారు. నిజంగా ఇది అపూర్వం గదా!

ఎచ్చట గంగా, గోదావరి ప్రవహిస్తూ వుందో, ఎచ్చట స్త్రీ గౌరవింపబడుతూ వుందో, అక్కడ సస్యశ్యామలమై, జనులు సుఖసంతోష కాంతులతో వుంటారు. అదే పవిత్ర భారతదేశం. అదే ప్రాచీన సంస్కృతికి సందేశం!

అందుకే వారలకు స్త్రీలంటే అమితమైన గౌరవం. తమకంటే పెద్దలైన వారంటే ఎనలేని గౌరవం; విద్యార్థులంటే ప్రేమ, బలహీనవర్గాల మీద అభిమానం, వారి మంచితనానికి గీటురాళ్ళు.

పరులకు మంచి చేయాలనే అతి తొందర ఆ మంచిని మైలపర్చాలనే వారలపై అతి కోపం, సమాజశ్రేయస్సుకు పరుగులు తీయాలనే అతి ఆలోచన మంచి ఫలితాలు కనిపించగానే, వినిపించగానే అతి ఆనందం ఒక్కొక్కసారి వారలకు విద్యుత్‌ఘాతాలై తగులుతున్నాయి. అయినాసరే అందరికన్నా గొప్ప పనులు చేయాలని, తాము తలచినది జరిగి తీరాలని, దృఢ సంకల్పంతో, ఆత్మాభిమానంతో, ఎవరు ఏమి తలచినా భయపడకుండా రాకెట్ లా దూసుకుపోవడమే వారి ధ్యేయం? మిన్ను విరిగి మీదపడినా చలించరు. అందరి బరువులు తామే మోయాలని, అన్ని పనులు తమద్వారానే జరుగాలని, భరించలేని బరువులుమోయడం మొదటినుండీ అలవాటయిపోయి, నమ్మినవారు ఏమి చెప్పినా చేస్తూ, చివరికి తాము నిలబడిన కొమ్మని తామే నరుక్కునే అమాయక హృదయశీలులు.

తమ తప్పుని తాము వొప్పుకొని, ఏ తప్పునయినా ఖండించి, క్షమించేవారే నిజమైన మహాత్ములు. వారలలో ఆ సుగుణం వుండబట్టే అందరూ వారలకు జేజేలు పల్కుతారు.

ఏ మంచికోసం నిరంతరం పాటుపాడుతూ వుంటారో, ఏ స్నేహం కోసం అనుక్షణం ఆరాటపడుతూ ఏ ఆత్మాభిమానంతో ఆదర్శ జీవితం సాగించాలని అనుకుంటూ వుంటారో, ఏ ప్రేమ వాత్సల్యాలతో తమను నమ్మినవారి శ్రేయస్సుకోసం కుతూహలపడుతూ వుంటారో, అవే వారి జీవితంలో ఒక్కొక్కసారి దగాచేసి, వారల మంచితనాన్ని, సహకారాన్ని పొందిన మిత్రులనే బుద్ధిమంతులే, మోసంతో వెన్నుపోటు పొడిచిన రోజులున్నాయి. అయినా వారల లక్ష్యసాధనమీద ఎంత మాత్రం అపనమ్మకం లేకుండా సాగిపోతూనే వున్నారు.

వ్యక్తిగత శీలసంపదలో, వ్యక్తిత్వంలో, ఆచరణలో, ఆలోచనలో, సంకల్పంలో, సంఘీభావంలో సమానులయిన శ్రీ రెడ్డిగారి, శ్రీ రాజుగారి జీవితచరిత్రలు అపూర్వము, అనూహ్యము.

జై హింద్.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

సృజనాత్మకశక్తిగల డాక్టరు చెన్నారెడ్డికి తాడేపల్లిగూడెంలో జరిగిన

# స్వాగత సత్కారముల సమీక్ష


వెలగల భాస్కరరెడ్డి

జిల్లా కాంగ్రెసు కమిటీ


—*—

అది 1979 ఫిబ్రవరి 5, సోమవారం. ప్రకృతి మాత పులకించి, సుగంధపరిమళాలను వెదజల్లే పూల బాటను, తాడేపల్లిగూడెం పురవీధులలో మలచిన మరువ రాని రోజు.

అకళంక దేశభక్తులు, నిగర్వి, రాజకీయ కిశోరము మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టరు మర్రి చెన్నా రెడ్డి, వారి సతీమణితో 'కోనార్క' ఎక్స్‌ప్రెస్‌లో తాడే పల్లిగూడెం చేరగానే, ధవళకాంతుల మోముతో; జగ త్తును సమ్మోహనపర్చే చిరునవ్వుతో, ముకుళిత హస్తా లతో సాక్షాత్కరించిన ఆ దంపతులకు, ప్రజాబంధు; మాజీ మంత్రి, ప్రస్తుత శాసన సభ్యులయిన శ్రీ చింతల పాటి వరప్రసాదమూర్తిరాజు ఆధ్వర్యములో జిల్లాలోని శాసన సభ్యులు, స్థానిక పుర ప్రముఖులు, వర్తకులు, మర్చంట్సుఛాంబరు ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థలవారు వీనుల విందైన పోలీసుబ్యాండుతో స్వాగ తం పలికారు.

అనంతరం శ్రీ చెన్నారెడ్డి దంపతులు విశ్రాంతి మందిరం చేరుకున్నారు.

లోకబాంధవుడు పశ్చిమాద్రిని అరుణారుణ కాంతులతో రాగ రంజితం చేస్తున్న సమయం అది. సహజ సుందర పల్లెసీమగా పేరుగాంచిన పత్తే పురంలో శ్రీ మూర్తిరాజుగారు, వారి సతీమణి అయిన శ్రీమతి కుమారీ సత్యవతీదేవి గారితో, శ్రీ చెన్నారెడ్డి దంపతులకు, పూర్ణ కుంభాభిషేకంతో, పట్టు వస్త్రాలతో ఘనసన్మానము జరిపినారు.

అనంతరం సర్వశక్తి స్వరూపిణి, అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి, జగజ్జననీ అయిన శ్రీ బాలాత్రిపుర సుందరి దేవాలయమునకు, లోకానికి వెలుగును ప్రసాదించే ప్రత్యక్ష సాక్షి సూర్యభగవానుడు దేవాలయమునకు శ్రీ చెన్నారెడ్డి దంపతులు శంఖుస్థాపన జరిపి, అచ్చట జిజ్ఞా సువులకు ఆధ్యాత్మిక ప్రబోధమును చేసినారు. పత్తేపురం ప్రజలు జేజేలతో అపూర్వ స్వాగతం అందజేసినారు. వారి 61 వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా 61 రకముల స్వీట్సుతో విందును ఏర్పాటు చేసినారు శ్రీ మూర్తి రాజుగారి యింట.

పిమ్మట ప్రజాహితుడు, దేశసేవా ధురంధరుడు, చెన్నారెడ్డిగారి 61 వ జన్మదినోత్సవమునకు శుభ సూచక ముగా, నిస్వార్థ ప్రజాసేవకుడు, నిరంతర ప్రజా శ్రేయోభిలాషి, విద్యాదాత, శ్రీ మూర్తి రాజుగారి నాయకత్వంలో 61 గ్రామ ప్రజలు ఉప్పొంగి పొంగే కడలి తరంగాల ఆనంద సందోహాలకు ప్రతిరూపంగా సుందర స్వప్నాల హరివిల్లులా, కళాత్మకంగా నిర్మించిన 61 ద్వారముల గుండా, పరవశించిపాడే ప్రజల జేజేలను సహృదయంతో స్వీకరిస్తూ, విద్యుద్దీపాల అలంకరణలో 61 ఏనుగులు, 61 తేళ్ళు, 61 నెమళ్ళు, 61 నక్షత్రములు సహజ సుందర రంగులలో చిత్రీకరించినందున, వెదజల్లే వివిధ రంగుల విద్యుత్‌కాంతులలో, విరజిమ్మే బాణా సంచాల, చర్చిలైట్ల వెలుగులో దివి నుండి భువికి దిగి వచ్చిన స్వర్గధామ మన్నట్లు, సర్వాంగ సుందరముగా నిర్మించిన తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హైస్కూలు లోని విశాల మైదానంలోని సభా వేదికకు చేరుకున్నారు.


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

సభా వేదికకు చేరుకొనేముందు తెల్లటి మల్లెపందిరి నుండి 61 కాగడాల దివిటీల వెలుగులో, 61 మంది వేద బ్రాహ్మణుల వేదపఠనంతో పూర్ణ కుంభంతో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మూర్తిరాజుగారు స్వాగతం పలికారు. శ్రీ చెన్నారెడ్డి దంపతులు ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ మూర్తిరాజుగారు స్వాగతం పలికారు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది శ్రీ ఎం. ఏ. అజీజ్ గారు సభకు అధ్యక్షత వహించినారు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' ప్రార్థన పిదప, దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు సభా ప్రారంభము గావించినారు. సుందరముగా రూపొందించిన సావనీరును న్యాయశాఖామాత్యులు శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారు ఆవిష్కరించినారు. రమణీయ రంగుల కలయికతో నిర్మల ఆర్టుపై మలచిన స్వాగత పత్రాన్ని జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీ వెలగల భాస్కరరెడ్డిగారు సమర్పించినారు. సుమారు 50 వేల మంది ప్రజానీకంతో సభ జగజ్జేయమానంగా వెలుగొందింది.

ప్రియతమ శ్రీ మూర్తిరాజుగారు ప్రియతమ ముఖ్యమంత్రి దంపతులకు కనకాభిషేకము జరిపినారు. అత్యంత వైభవోపేతముగా దంపతులకు తులాభారము జరిపినారు. లాయర్లు, డాక్టర్లు, మేధావులు, కళాకారులు, సాహితీపరులు, ప్రజా నాయకులు అనేకులు, ముఖ్యమంత్రి త్యాగశీలతను, కార్యచతురతను, నిర్మాణాత్మకమైన కృషిని వేనోళ్ళ కొనియాడిరి. అందుకు శ్రీ చెన్నారెడ్డిగారు ఉచితరీతిని సమాధానమిస్తూ, తన జీవితం దేశ ప్రజల శ్రేయస్సు కొరకు అంకితం చేసుకున్నానని, సర్వమానవ సౌభ్రాతృత్వం, సకల మానవ సమానత్వమే తన ధ్యేయమనీ ఉద్ఘాటించారు.

నాల్గు దశాబ్దాల ముఖ్యమంత్రి రాజకీయ జీవితంపై వ్యాస రచన పోటీ నిర్వహించగా, దేశం నలుమూలలనుండి 600 వ్యాసాలు వచ్చినవి. ఒక న్యాయమూర్తి, ఒక శాసన సభ్యుడు, ఒక ప్రముఖ కవి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ఈ సాహితీ పోటీలో గెలుపొందిన ఉత్తమ రచనకు, ఉస్మానియా విశ్వవిద్యాలయములో ప్రొఫెసర్ శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యంగార్కి ప్రథమ బహుమతిగా రు. 1116లు, పశ్చిమ గోదావరి జిల్లా వాశిరైన శ్రీమతి సత్తి కమలగార్కి ద్వితీయ బహుమతిగా రు. 558 లు బహూకరించి సత్కరించారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. ఏ. అజీజుగారికి శ్రీ మూర్తిరాజుగారు మెమెంటోలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు మూర్తిరాజు మెమెంటోలు సమర్పించారు.

సీనియర్ శాసనసభ్యులు, ప్రజాహిత కార్యక్రమములతో సంబంధముగల శ్రీ మూర్తిరాజుగారి నాయకత్వములో యీ కార్యక్రమములు, సర్వశోభాయమానముగా కన్నులు మిరుమిట్లుగొల్పే దివ్వెల వెలుగులలో 50 వేల ప్రజానీకం ఆనందోత్సాహములతో జరిగినవి.

ఆనాటి సాయంకాలము 20 వేలమంది పేద ప్రజలకు పులిహోరంతో అన్నదానం చేశారు. 61 మంది స్త్రీలు, 61 మంది పురుషులకు వస్త్రదానం చేసినారు. ప్రముఖ కళాకారుడు కేశా చిత్రీకరించిన ఛాయా చిత్రములను ముఖ్యమంత్రి దంపతులు తిలకించినారు. 61 ద్వారములపై నాయకుడు శ్రీ చెన్నారెడ్డి విశిష్టత, గుణగణాలు, కళాత్మకముగా రూపొందించబడ్డాయి. చిత్రకారుడు శేషారావు ఈ అపురూప ద్వారములపై మలచిన కళ ఈ ద్వారములకు ఒక ప్రత్యేకత. ఆ రాత్రి శ్రీ కలిదిండి సుబ్బరాజు గారు విందు జరిపినారు. ఆనందోత్సాహములతో ముఖ్యమంత్రి దంపతులు కార్యక్రమములను పూర్తి చేసుకొని ఆంధ్రుల అందాల నగరం భాగ్యనగరానికి బయలుదేరినారు.

శ్రీ మూర్తిరాజుగారు కళాత్మకంగా నిర్మాణం చేసిన ఈ కార్యక్రమం చరిత్రలో ప్రగతిపథాన చిరస్మరణీయమై నిలచి యుండగలదు.

శ్రీ చెన్నారెడ్డిగారి దేశ సమైక్యతా దీక్ష ప్రజల హృదయ మందిరాలలో, ఆచంద్రతారార్కముగా నిలచి, భావితరాలవారి భాగ్యోదయానికి మార్గదర్శకము కాగలదు.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



Dr. M. Channa Reddy and Shrimathi Savitri Devi

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



Dr. M. Channa Reddy with his family

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# మన ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారి జీవిత విశేషాలు

—గోపరాజు వెంకటానందం

పూవు పుట్టగానే పరిమళిస్తుందంటారు పెద్దలు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారి జీవితం పరికిస్తే ఈ లోకోక్తి యదార్థమని ఋజువు చేసింది.

శ్రీ చెన్నారెడ్డిగారి జీవితం చిన్ననాటినుండి వీరోచితమైనదే. ఆయన ఏ రంగంలో కాలు పెట్టినా, ఆ రంగం ముందుకు నడుస్తూ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వికసించిందే తప్ప, తప్పటడుగువేసి దిగజారి పోలేదు.

## బాల్యము

నేటికి సరిగా 60 సంవత్సరాల క్రితం అనగా 1919 జనవరి 13 వ తేదీని హైదరాబాదు జిల్లాలోని వికారాబాదు తాలూకాలో సిరిపురం అనే చిన్న గ్రామంలో శ్రీ చెన్నారెడ్డిగారు శ్రీ లక్ష్మారెడ్డి, శ్రీమతి శంకరమ్మ గార్లకు జన్మించారు. ఆ తల్లిదండ్రులకు ఆయన ఏకైక పుత్రుడు కావడంవల్ల, వారి కందుబాటులో ఉన్నంతవరకు ఉన్నత విద్యను నేర్పి చాలని ఆ పుణ్య దంపతులు ఆరాటపడ్డారు.

అంతట, ఉన్నత విద్యాభ్యాసానికై శ్రీ చెన్నారెడ్డిగారిని హైదరాబాదులో నున్న ఆయన మేనమామలు శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, నారాయణరెడ్డిగార్ల ఇంటికి పంపారు

## వైద్యవృత్తి

శ్రీ చెన్నారెడ్డిగారికి చిన్ననాటినుండి వైద్యవృత్తిని చేబట్టాలనే ఆకాంక్ష బలంగా ఉండేది చివరకు తన 22 వ ఏట ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం. బి బి. ఎస్ పట్టా తీసుకొనడం ద్వారా ఆయన ఆశయం సిద్ధించింది.

ఇప్పటివలె ఆ రోజులలో ఎం. బి బి. ఎస్ పరీక్షనందు కృతార్థులైనవారు "హౌస్ సర్జను" చేయాలనే నియమం ఉండేది కాదు. అందుచేత శ్రీ రెడ్డిగారు వెంటనే రాష్ట్రప్రభుత్వశాఖలో వైద్యులుగా నియమింపబడ్డారు. అయితే, చిన్ననాటినుండి స్వతంత్ర భావాలతో పెరుగుతూ వచ్చిన డాక్టరు చెన్నారెడ్డిగారు సంకుచిత వాతావరణంగల ప్రభుత్వోద్యోగంలో ఇమడలేక పోయారు. ఉద్యోగంలో ప్రవేశించిన రెండు నెలలలోనే ఆ ఉద్యోగానికి రాజీనామాచేసి హైదరాబాదులో స్వతంత్రంగా రెండు వైద్యాలయాలను నెలకొల్పి వైద్యంచేయుడం ప్రారంభించారు.

కాని వాటిని కూడా ఎక్కువ రోజులు నిర్వహించడం జరుగలేదు. దేశభక్తి, ప్రజాసేవ ఆయనలో తొణికిసలాడుతున్న కాలం అది. ఆయన తన శక్తి సామర్థ్యాలకు వైద్యవృత్తిని ఒక చిన్న ఆటవస్తువుగా భావించారే తప్ప, అదే తన జీవితధ్యేయమని ఆయన తలంచలేదు. తన హృదయంలో అంతర్వాణి ఏదో పలుకుతున్నట్లు, దేశమాత పిలుస్తున్నట్లు వినిపించింది. తన జీవితరంగం సువిశాలమైన భారతదేశంగాని నాలుగు గోడల మధ్య పరిమితమైన ఈ వైద్యాలయాలు కావని ఆయనకు వెంటనే స్ఫురించింది. ఆరుకోట్ల ఆంధ్రులకు నాయకత్వం వహించి, దేశాన్ని ముందుకు నడిపించుకొని పోగలిగే శక్తి సామర్థ్యాలున్నవ్యక్తి, డాక్టరుగా తన వద్దకు వచ్చిన రోగులకు చికిత్సచేస్తూ చేతులు ముడుచుకొని కూర్చొగలరా? అందుచేత మరొక రెండు సంవత్సరాలకు ఆ రెండు చికిత్సాలయాలను మూసివేసి, తన జీవితాన్ని పూర్తిగా దేశ రాజకీయాలకు అంకితం చేశారు.

## విద్యార్థి దశలోనే రాజకీయాలు

హైస్కూలు విద్యార్థిగా ఉన్న రోజులలో, శ్రీ చెన్నారెడ్డిగారు వక్తృత్వ పోటీలను ఏర్పాటుచేయడం, గ్రంథాలయాలను స్థాపించడం మొదలగు సేవా కార్యక్రమాలను నిర్వహించి, తోటి విద్యార్థులను ఉత్తేజ పరిచేవారు

కాలేజీలో చదువుతున్న రోజులలో సాంఘిక సేవాదళాలను ఏర్పాటుచేసి వాటికి నాయకత్వం వహించడమో, లేదా నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ మహాసభలలో ప్రతినిధిగా పాల్గొనడమో చేస్తూ ఉండేవారు.

## వివాహం

డాక్టరు చెన్నారెడ్డిగారి చిన మేనమామ శ్రీ కొండా నారాయణ రెడ్డిగారు. వీరి కుమార్తె శ్రీమతి సావిత్రీదేవిగారు ఈమె తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడం చేత, నారాయణరెడ్డిగారి అన్నగారు శ్రీ రంగారెడ్డిగారు సావిత్రీదేవి గారిని పెంచి, పెద్దజేసి, చెన్నారెడ్డిగారికిచ్చి 1936 మే 3 వ తేదీన వివాహం చేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు

1935 లో డాక్టరు చెన్నారెడ్డిగారు ఆంధ్ర మహాసభ సమావేశంలో పాల్గొన్నారు ఆంధ్రమహాసభ అంటే, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు అవతరించక పూర్వం ఉన్న రూపమది. నిజాం ఏలుబడిలో కాంగ్రెసు పేరుతో ఒక సంస్థను స్థాపించడానికి సాహసం



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

లేని కారణంచేత ఆనాటి నాయకులు ఆంధ్రమహాసభల పేరుతో ఏటేటా మహాసభలు జరిపి, నైజాంకు వ్యతిరేకంగా ప్రజలను ఉత్తేజపర్చి, వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చేవారు.

1946 లో జరిగిన రాష్ట్ర స్టేట్‌కాంగ్రెసు మహాసభకు శ్రీ చెన్నారెడ్డిగారు ఆహ్వానసంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. చివరకు ఈ స్టేట్ కాంగ్రెసు ఆధ్వర్యాన్నే, హైదరాబాదు ప్రజలు నిజాం నిరంకుశ పరిపాలనను ఎదుర్కొని పోరాడారు నిజాం మీద సాగించిన ఈ పోరాటాన్ని అహింసాయుత పద్ధతిని సాగించాలని డాక్టరు చెన్నారెడ్డిగారి అభిమతము. ఈ సందర్భంలో ఆయన ఢిల్లీ వెళ్ళి అఖిలభారత కాంగ్రెసు నాయకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, డాక్టరు రాజేంద్రప్రసాద్ గార్లను కలుసుకొని వచ్చారు. మహాత్మ గాంధీ ఆశీస్సులను కూడా పొందారు

హైద్రాబాదు స్వాతంత్ర్య పోరాటం ఉధృత రూపం దాల్చడంతో, నిజాం ప్రభుత్వం నాయకులందరినీ అరెస్టు చేసింది. అరెస్ట్ అయిననాయకులలో డాక్టరుచెన్నారెడ్డి కూడా ఉన్నారు. ఆ తర్వాత, కొద్దికాలానికి అరెస్టు అయిన వారిలో అగ్రనాయకులు ఎనమండుగురిని నిజాం ప్రభుత్వం విడుదల చేసి, సంప్రదింపులకు ఆహ్వానించింది. విడుదలయిన ఎనమండుగురి నాయకులలోను చెన్నారెడ్డిగారు చిన్నవారు. సంప్రదింపులు విఫలం కావడంతో, నిజాం ప్రభుత్వం దమననీతిని అవలంబించి, రాక్షస పరిపాలన చేయ ప్రారంభించింది. ఇదే సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రమంతటా రజాకారులు విజృంభించారు. దీనికి ప్రత్యామ్నాయంగా, స్టేటు కాంగ్రెసు నాయకులందరు హైదరాబాదు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు వలస వెళ్ళి, అక్కడినుండి ఉద్యమం సాగించారు. ఆ సమయంలో డాక్టరు చెన్నారెడ్డిగారు విజయవాడ వచ్చి, "హైదరాబాదు" అనే వారపత్రికను నిర్వహిస్తూ, హైద్రాబాదు ప్రజలు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృత పరిచారు.

ఈ సమయంలో భారత ప్రభుత్వం కలుగజేసుకుని నిజాంపై పోలీసు చర్యలను తీసుకొని, హైదరాబాదు సంస్థానాన్ని ఇండియాలో అంతర్భాగంగా విలీనం చేసింది. దానితో ఇండియా పార్లమెంటుకు హైద్రాబాదు రాష్ట్రంలోని కొందరిని ప్రజా ప్రతినిధులుగా భారత ప్రభుత్వం తీసుకొనడం జరిగింది. ఆనాటి పార్లమెంటు సభ్యులలో డాక్టరు చెన్నారెడ్డిగారుకూడా ఒకరు. పార్లమెంటులో హైదరాబాదులోని విషమ సంఘటనలను, పరిస్థితులను గురించి శ్రీచెన్నారెడ్డిగారు చేసిన ప్రసంగములు నెహ్రూ, రాజాజీల వంటి వారిని ఆకర్షించాయి. దీని పర్యవసానంగా శ్రీ రెడ్డిగారు కాంగ్రెసు పార్టీ విప్‌గా ఎన్నుకోబడ్డారు.

## మంత్రి పదవులు

ఇంతలో 1952లో దేశమంతటా ప్రప్రథమంగా వయోజన వోటింగు పద్ధతిని జనరలు ఎన్నికలు జరిగాయి. డాక్టరు చెన్నారెడ్డి హైద్రాబాదు రాష్ట్రశాసన సభకు ఎన్నుకోబడ్డారు. తర్వాత శ్రీ బూర్గుల వారిమంత్రివర్గంలో ఆహార, వ్యవసాయ శాఖల మంత్రిగా తీసుకోబడ్డారు.

ఈ సందర్భంలో డాక్టరు రెడ్డిగారు ఇండియన్ డెలిగేషనుకు నాయకత్వం వహించి, 1953-1955 సంవత్సరాలలో విదేశాలు పర్యటించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తర్వాత శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాలలో కూడా డాక్టరు చెన్నారెడ్డిగారు మంత్రిగా పని చేశారు.

డాక్టరు రెడ్డిగారు 1967లో శ్రీమతి ఇందిరా గాంధీచే కేంద్ర మంత్రివర్గంలో ఉక్కు-శాఖామంత్రిగా తీసుకోబడ్డారు.

## తెలంగాణా ఉద్యమం

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రజలు సాంఘిక ఆర్థికవిద్యా రంగాలలో వెనుకబడి యుండడాన్ని డాక్టరు చెన్నారెడ్డిగారు సహించలేకపోయారు డాక్టరు రెడ్డిగారు 1968లో ఢిల్లీ నుండి హైదరాబాదుకు తిరిగి రాగానే "తెలంగాణా ప్రజా సమితి" అనే పార్టీని నెలకొల్పి, ప్రత్యేక తెలంగాణా నిర్మాణం కొరకు పోరాటం సాగించారు. కాని దూరదృష్టి గల నాయకులు గావడంవల్ల డాక్టరు రెడ్డిగారు కొద్దికాలానికే ఈ ఉద్యమాన్ని విరమింప జేశారు.

ఆ తర్వాత కొంతకాలానికి ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణా ప్రాంతంలోను కూడా కొంతకాలం వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి కాని కేంద్ర నాయకులు కలుగజేసుకొని, ఆంధ్రప్రదేశ్ సమగ్రత్వాన్ని కాపాడారు.

## గవర్నరు పదవి

డాక్టరు చెన్నారెడ్డి శక్తి సామర్థ్యాలను గుర్తించిన అప్పటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, ఈయనను ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా నియమించింది. 1974 అక్టోబరు 24వతేదీ విజయ దశమినాడు డాక్టరు రెడ్డిగారు గవర్నరుగా పదవీ స్వీకారం చేశారు.

## ముఖ్యమంత్రి పదవి

మరల శ్రీ చెన్నారెడ్డిగారి జీవితంలో మరొక క్రొత్త మలుపు తిరిగింది. 1977 అక్టోబరులో శ్రీ రెడ్డిగారు ఉత్తరప్రదేశ్ గవర్నరు పదవికి రాజీనామా చేసి హైదరాబాదుకు తిరిగి వచ్చారు. దేశ పరిస్థితులను, వివిధ రాజకీయ పక్షాల తీరుతెన్నులను పరిశీలించారు. చివరకు కాంగ్రెసు (ఐ) పార్టీని తమ పార్టీగా నిర్ణయించుకున్నారు. 1978 జనవరి 18వ తేదీని రాష్ట్ర కాంగ్రెసు (ఐ) అధ్యక్ష పదవిని స్వీకరించారు. 1978 ఫిబ్రవరిలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో డాక్టరు చెన్నారెడ్డిగారి కృషి వలన కాంగ్రెసు (ఐ) పార్టీ 180 స్థానాలు గెలుచుకొన్నది. అత్యధిక సంఖ్యాబలం గల కాంగ్రెస్ (ఐ) పార్టీ తరఫున డాక్టరు చెన్నారెడ్డిగారు 1978 మార్చి 6వ తేదీని ముఖ్యమంత్రి పదవిని చేబట్టి, ఆంధ్ర ప్రజల జేజేలను అందుకొన్నారు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



Shri Lakshma Reddy *(Father)*



Smt. Shankaramma *(Mother)*



Shri K. Narayana Reddy *(Father-in-Law)*




Smt. Rajamma *(Mother-in-Law)*

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



*Four genarations*–With grandfather Anant Reddy, father Lakshma Reddy and eldest son krishna

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




The Doctor after the Convocation

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# డా॥ మర్రి చెన్నారెడ్డిగారికి స్వాతంత్ర్య సమరయోధుల అభినందనలు

సుమారు 200 సంవత్సరాలు బానిసత్వంలో మ్రగ్గిన భారత దేశం మహాత్మాగాంధీ నాయకత్వమున స్వాతంత్ర్యం సాధించుకొన్నది. ఆ విధంగా భారత స్వాతంత్ర్య సంగ్రామాలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలతో రాజకీయపింఛనులు మంజూరు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం యిచ్చిన ఈ పింఛనులు దేశంలోని కొద్దిమందికే పరిమితమైనవి. నిజానికి చిత్తశుద్ధితో ఆనాడు స్వాతంత్ర్య సమరాగ్నిలో పాల్గొన్న చాలమందికి కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయం అందలేదు. దీనితో చాలామంది స్వాతంత్ర్య సమరయోధులలో నిరాశ, నిస్పృహ, నిరుత్సాహములు ఆవరించాయి.

స్వాతంత్ర్య సమరయోధుడైన డాక్టరు చెన్నారెడ్డిగారు ఈ పరిస్థితిని అవగాహన చేసుకొని, బ్రిటిషు ప్రభుత్వంతోను, నిజాంతోను కూడా జరిగిన స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొన్న ప్రతి స్వాతంత్ర్య సమరయోధునికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్లే నెలకు రు. 200 ల చొప్పున పింఛను ఇవ్వబడుతుందనీ, ఇది తాను ముఖ్యమంత్రి పదవికి వచ్చిననాటినుండి అమలులోనికి వస్తుందనీ ఉత్తర్వులు జారీ చేశారు. కొన ఊపిరితో తమ జీవితాలను కొనసాగిస్తున్న స్వాతంత్ర్య సమరయోధులు డాక్టరు చెన్నారెడ్డిగారి ఉత్తర్వులకు కృతజ్ఞతలను వెలిబుచ్చుతూ, తమ అభినందనలను తెలియజేశారు. నిజానికి ఈ ఉత్తర్వులను జారీ చేయడం డాక్టరు చెన్నారెడ్డిగారి ధైర్య సాహసాలకు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపట్ల ఆయనకుగల అపారమైన ప్రేమాభిమానాలకు ఒక మచ్చుతునక అని చెప్పక తప్పదు.

---

దేశమును ప్రేమించుమన్నా  
మంచియన్నది పెంచుమన్నా  
దేశమంటే మట్టికాదోయ్  
దేశమంటే మనుజులోయ్ ॥

— *మహాకవి గురజాడ*



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



As General Secretary of the Reception Committee
of Hyderabad Congress Session–1946

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# డాక్టరు చెన్నారెడ్డిగారి విశిష్ట వ్యక్తిత్వం

- సి. హెచ్. వి. పి. మూర్తిరాజు
ఎం. ఎల్. ఏ.

పుట్టుకతోనే కొందరు నాయకులుగా జన్మిస్తారు. కొందరిపై నాయకత్వం రుద్దబడి, నాయకులుగా చేయబడతారు. మరికొందరు నాయకత్వం తెచ్చి పెట్టుకుంటారు. ఈవిధంగా నేటి మన నాయకులలో మూడు రకాలవారున్నారు. మన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారు జన్మతః నాయకులు. అంతే కాదు. ఆయన ప్రథమ శ్రేణికి చెందిన నాయకుడు అని అనడంలో కూడా అతిశయోక్తి ఏమీ లేదు.

తమ శక్తిని కేవలం తమ స్వార్థం కొరకేగాక లోక సేవ కొరకు కూడా ఎవరు వినియోగిస్తారో వారిది సార్థక జీవితం. అట్టివారే కారణజన్ములు. ఆ కోవకు చెందిన మహామనీషి డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారు.

భారతదేశంలో ఆనాటి కానాడు ప్రజాసేవ, సాంఘిక సేవా భావాలు తగ్గిపోతున్నవి. ఇది నిజానికి ఈనాటి పరిస్థితి. అయితే, దీనితో సరిపోలేదు. ఒకవైపున సేవాభావం తగ్గిపోతూ ఉంటే, మరోవైపున భోగపరాయణత్వం పెరిగిపోతున్నది. భోగ విలాసాలు మితిమీరిపోయి, స్వార్థపరుల సంఖ్య సమాజంలో పెరిగిపోవడంవల్ల, నిస్వార్థ ప్రజాసేవకులు కరువైపోతున్నారు. సామాన్య ప్రజల దైనందిన కష్టాలను పట్టించుకొని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారు అసలు లేరీనాడు. ఇట్టి వాతావర ణంలో తాను నమ్మిన సిద్ధాంతాలపై నిలబడి నిజాయితీతో కర్తవ్య నిర్వహణ గావిస్తున్న బహు కొద్దిమంది ప్రజా నాయకులలో డాక్టరు చెన్నారెడ్డిగారొకరు. సామాన్య ప్రజానీకానికి, బలహీన వర్గాలకు డాక్టరు చెన్నారెడ్డిగారు ఒక ఆశాజ్యోతిగా వెలుగొందారీనాడు.

## దేశ రుగ్మతకు వైద్యం చేసిన డాక్టరు

శ్రీ చెన్నారెడ్డిగారి వ్యక్తిత్వం చిన్ననాటినుండి విలక్షణ మైనదే. విద్యార్థి దశలోనే సేవాశక్తిని అలవరచుకొన్న వ్యక్తి ఆయన.

వైద్య వృత్తిని చేబట్టి ప్రజల రుగ్మతను నిర్మూలించ డానికి కంకణం కట్టుకొన్న డాక్టరు ఆ పరిమిత కార్యకలాపాలతో తృప్తిపడక, దేశాన్ని అంటిపెట్టుకొని పీడిస్తున్న పార్టీ కక్షలు, సంకుచిత రాజకీయాలు, స్వార్థపరత్వం, కులతత్వాలువంటి జాడ్యాలను నిర్మూలించడానికి కూడా దీక్ష వహించి, దేశ నాయకత్వాన్ని చేబట్టారు డాక్టరు చెన్నారెడ్డిగారు

## పదవులే వెదుక్కుంటూ వచ్చాయి

పదవులకోసం డాక్టరు చెన్నారెడ్డిగారు ఎన్నడూ ప్రాకులాడ లేదు. నిజానికి పదవులే ఆయనను వెదుక్కుంటూ వచ్చాయి.

అంతకు పూర్వంవరకు నిజాం పరిపాలనను ఎదుర్కొన డంలో తన కాలాన్ని, శక్తిని ధారపోసిన శ్రీ చెన్నారెడ్డిగారు 1942 లో ప్రప్రథమంగా శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి మంత్రి వర్గంలో వ్యవసాయశాఖ మంత్రిగా చేరారు.

ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత రెండుసార్లు శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలోను, 1964 లో బ్రహ్మానందరెడ్డి గారి మంత్రివర్గంలోను, 1967 లో ఇందిరా కాంగ్రెసు నాయకత్వ మున కేంద్ర మంత్రివర్గంలోను పనిచేశారు.

మంత్రి పదవే ఆయన ధ్యేయంకాదు. కాని చేతినిండా మాత్రం ఏదో ఒక పని ఉండాలి. మంత్రిపదవి లేనికాలంలో కూడా ఆయన అనేక బాధ్యతాయుతమైన పదవులను నిర్వహిం చారు.

పైగా సులభంగా, సుఖంగా సాగే పనిని మెచ్చి చేతబట్టే తత్వం కాదు వారిది. అంతమాత్రంచేత 'మనకెందుకు' అని చేతులు ముడుచుకొని మౌనముద్ర వహించే తత్వమూ కాదు. కష్ట సాధ్య మైన పనిని స్వీకరించి దానిని సమర్థవంతంగా సాధించడమే వారి నేర్పరితనం. తాను తలపెట్టిన కార్యంలో కృతకృత్యులయ్యే వరకు వజ్ర సంకల్పంతో పనిజేస్తారు.

వీరిది పసిపిల్లవాని మనస్తత్వం. కావేషాలకు, కక్షలకు ఆయన హృదయంలో స్థానంలేదు నిరంతరం ఆలోచనలతోను, పనుల ఒత్తిడులతోను సతమతమవుతున్నా, పసిపిల్లవానిలా నవ్వ గలుగుతారు.

## శక్తిమంతమైన ఆలోచనా సరళి

శ్రీ చెన్నారెడ్డిగారు ఎంత శక్తిమంతులో వారి ఆలోచనా సరళికూడా అంత శక్తిమంతమైనది.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

ప్రతివాద భయంకరుడు ఆయన. ఆయన మనస్సుకు అంగీకారంలేని ఏ కార్యము ఇతరుల ప్రోద్బలంమీద చేబట్టరు సరికదా- అది ప్రజా శ్రేయస్సుకు భంగకరమని తోచినప్పుడు దానిని ఎదిర్చి నిలిచే సాహసంగల వ్యక్తి. అందుకే ఆయనను ఒక వర్గంవారు 'తిరుగుబాటుదారుడు' అని చెప్పుకొంటారు ప్రజాహిత కార్యాల కొరకు ఆందోళన చేయడంలో అయన అందెవేసిన చెయ్యి.

నిజాం పరిపాలనను ఎదిరించడంతో ప్రారంభమైన ఈ ఆందోళనతత్వాన్నే, ఆయన సంఘంలో ప్రజలకు జరిగే అన్యాయాలను ఎదుర్కొనడంలో కూడా ఆయుధంగా స్వీకరించారు.

## ఆధ్యాత్మిక తత్వం

నిత్యం రాజకీయాలలో మునిగి తేలే వ్యక్తులు ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి చూపడం అరుదు కాని శ్రీ చెన్నారెడ్డిగారి విషయంలో ఇది ఒక ప్రత్యేకతను కలిగియుంది.

ఆయన ప్రతిరోజు యోగాభ్యాసం చేస్తారు. ఆసనాలు వేస్తారు అవకాశం దొరికినప్పుడల్లా పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు. స్వాములను, బాబాలను సందర్శించి వారి ఆశీస్సులను పొందుతారు.

ఆయన స్వతహాగా డాక్టరు. ప్రతి విషయాన్ని భౌతిక దృష్టితో పరిశీలించే తత్వం డాక్టర్లది. అయినా డాక్టరు చెన్నారెడ్డిగారు అనేక యుద్ధముల ఆరితేరిన వృద్ధమూర్తిలా, రాత్రింబగళ్ళు రాజకీయ సమస్యలతో సతమతమవుతున్నా, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ఆధారభూతమైన ఆధ్యాత్మిక విషయాలను విడనాడడమనేది నేల విడిచి సాము చేయడం వంటిదని గ్రహించిన మానవతావాది. ఈ యోగాభ్యాస శక్తివల్లనే బహుశా ఆయన రోజుకు పద్దెనిమిది గంటలనుండి ఇరవై గంటల వరకు పనిచేయ గలుగుతున్నారని అనిపిస్తున్నది.

## ప్రజల మనిషి

డాక్టరు చెన్నారెడ్డిగారు ఉత్తరప్రదేశ్ గవర్నరుగా ఉన్న కాలంలోనే అక్కడ రాష్ట్రపతి పరిపాలన అమలులోనికి వచ్చింది. ఆ రాష్ట్ర ప్రథమ పౌరునిగా రాజ్యచక్రాన్ని చేబట్టి, ఆ కాలంలో ఆయన అనేక ప్రజోపయోగకరమైన కార్యాలకు పూనుకొని 'ప్రజల మనిషి'గా పేరుపొందారు.

మనిషిలో ఆవేశం ఉండడం మంచిదే. కాని కార్యసాఫల్యతకు అది ఒక్కటే చాలదు. ఆవేశంతోబాటు ఆలోచనకూడా ఉండాలి. డాక్టరు చెన్నారెడ్డిగారిలో ఆవేశం, ఆలోచన, ఆచరణ కూడా ఉన్నాయి.

అందుకే ఆయన ఉన్నతోన్నతమైన తన గవర్నరు పదవికి రాజీనామాచేసి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, అన్ని పార్టీలవారితోను సంప్రదించి, చివరకు రాష్ట్రంలో కాంగ్రెసు (ఐ) పార్టీకి నాయకత్వం వహించడంద్వారా ఒక మంచి నిర్ణయానికి రాగలిగారు.

## చిరంజీవి

ప్రగతిశీలురు, ప్రజానాయకులు అయినవారు ప్రజల హృదయాలలో ఎప్పుడూ చిరంజీవులే.

అందుచేత సాహసవంతులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజానాయకులునైన మన ముఖ్యమంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి గారు ఎప్పుడూ చిరంజీవియే.

డాక్టరు చెన్నారెడ్డిగారికి 1979 జనవరి 13 వ తేదీతో 60 సంవత్సరాలు నిండాయి. ఇప్పుడు వారి 61 వ జన్మదినోత్సవాన్ని దేశమందంతటా ప్రజలు అతి వైభవంగా జరుపుకుంటున్నారు.

తైత్తరీయోపనిషత్తులోని ఈ శ్లోకం ఈ సందర్భంలో గమనించదగ్గది.

శ్లో॥ కుర్వన్నే దేహ కర్మాణి
జిజీవిషేత్ శతం సమాః
ఏవం త్వయి నాన్యదేతోస్తి
న కర్మ లిప్యతే నరః॥

"కర్మచేయుచు శత సంవత్సరాలు జీవించాలని ఆశిద్దాము. అదియే నీవు చేయగలిగినది. ఇంతకన్న వేరు విధములేదు. నరునకు కర్మ అంటదు"

పైన పేర్కొన్న శ్లోకం దృష్ట్యా డాక్టరు చెన్నారెడ్డిగారు సత్కర్మలుచేస్తూ శత సంవత్సరాలు జీవించాలని ఈ సమయంలో వారికి మన శుభాకాంక్షలు తెలియజేద్దాము.

---

వృక్షవర్గమ్మునకు వటవృక్షమట్లు
మంత్రివర్గమునకు ముఖ్యమంత్రివీవు,
నీడనిమ్ము పీడిత జనానీకమునకు
ఆశ్రయముకమ్ము ఆశావిహంగతతికి.

— బోయిభీమన్న



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# మా నాన్న

రవి, శశి, వసు

మా నాన్న అంటే మాకు భయమూ, భక్తీ ప్రేమ- ఈ మూడింటిలో ఏదిఎక్కువో, ఏది తక్కువో చెప్పలేము. ఒక్కొక్కప్పుడు నాన్న ఇంట్లో అడుగు పెడ్తున్నారంటే అంతా గప్‌చుప్. ఇంకొకప్పుడు మా స్నేహితుడితో రమ్మీ, బాట్‌మెంటన్, టెన్నిస్ ఆడుకున్నట్లుగానే ఆడుకునేవాళ్ళం. అప్పుడప్పుడు ఉల్లాసంగా అమ్మను 'సావిత్రీ!' అంటూ పిల్చి, 'రవీ, శశీ, వసూ-అంతా రెడీగా ఉండండి, పిక్చర్‌కు పోదాం' అంటారు. మా నాన్న దృష్టిలో సినిమా అంటే రోజూ రొటీన్‌గా చేసే పనిలో కొంత డైవర్షన్ అన్నమాట. చిన్నప్పుడు మేము హాయిగా పిక్నిక్స్‌కు కూడా పోయేవాళ్ళం. మా నాన్న దృష్టిలో కేవలం పుస్తకాలు ముందరవేసుకుని బట్టీ పట్టడం చదువు కాదు. పిల్లలు ఉల్లాసంగా పెరిగి, శారీరకంగా ఆరోగ్యవంతులై ఉంటే మానసికంగా బలపడి విజ్ఞానవంతులౌతారని అంటారు. అందుకే మమ్ములను ఎప్పుడూ చదువు విషయంలో కఠినంగా శిక్షించలేదు. 'పరీక్షలో మీకు బాగా మార్కులు వస్తాయి అనే నమ్మకం ఉంటే క్రికెట్ టెస్ట్ మాచెస్ కామెంట్రీ వినవచ్చు; నాటకం చూడవచ్చు' అనేవారు. అయినా, మేం ఎప్పుడూ విచ్చలవిడిగా ప్రవర్తించలేదు. మా నాన్న ఏదీ అంతగా పట్టించుకోనట్లుగానే ఉంటారు. కాని, ప్రతి చిన్న విషయాన్ని కూడ ఎంతో సూక్ష్మంగా పరిశీలిస్తారు. అంటే, మా ఇంట్లో, వారికి తెలియకుండా అటు పుల్ల ఇటు కదలదు. వారు దేన్నయినా క్షమిస్తారేమో కాని పనిలో నిర్లక్ష్యాన్ని, సోమరితనాన్ని మాత్రం క్షమించరు. అప్పుడు చండశాసనుల వలె కనబడ్తారు. ఆ నిమిషం తరువాత ఆలోచిస్తే ఆ కోపంలో మా బాగును గూర్చి ఎంత తపన ఉందో అర్థమవుతుంది. ఇది ఒక్క మా విషయంలోనే కాదు; వారితో సంబంధం ఉన్న ప్రతివారిపట్ల కూడ ఈ విషయం యథార్థం అనే చెప్పవచ్చు. కోపం ఎంత తొందరగా వస్తుందో అంత తొందరగా పోతుంది. కాని, ఇప్పుడిప్పుడు పూర్తిగా కోపాన్ని మర్చిపోతున్నారు. రానురాను తాత్త్వికదృష్టిని పెంచుకుంటున్నారు. నాన్న రాజకీయంగా ఇంత ఉన్నత పదవిలో ఉన్నా, మేం ఉద్యోగాలలో ప్రవేశించలేదు. దేశం ఆర్థికంగా సౌష్ఠవాన్ని సంపాదించుకోవాలి అంటే పారిశ్రామికంగా, వ్యావసాయికంగా ప్రగతి పొందాలి. అందుకు అవకాశం ఉన్న యువకులు ముందుకు రావాలి అంటారు. అందుకే మాలో ఒకరం ఇండస్ట్రీ, మరొకరం వ్యవసాయాన్ని చేపట్టాం. 'మనం చేత బట్టింది మట్టి ఐనా సరే, బుద్ధిని ఉపయోగించి బంగారం చేయవచ్చు' అంటారు. 'ఏ రంగంలోనైనా సరే, ఉత్తమ ఫలితాలను సాధించాలి అంటే తగిన పరిశ్రమా, పరిశోధనలు చేయాలి' అంటారు. వారి దృష్టిలో వరిపంటకన్నా కమర్షియల్ క్రాప్‌కే ప్రాధాన్యం ఎక్కువ. అందుకే, మేం మెడిసినల్ ప్లాంట్స్, పట్టుపురుగుల పెంపకానికి ఉపకరించే మల్బరీ చెట్లను పెంచుతున్నాం. ఇంతకు పూర్వం హైదరాబాదు రాష్ట్రంలో ద్రాక్ష పంటను ప్రారంభం చేసి, దేశవ్యాప్తంగా ఆ పంటను కమర్షియల్ క్రాపుగా పండించడానికి నాన్నగారు ఎంతో చేయూతనిచ్చారు. అల్లే కోళ్ళపెంపకం, పాల ఉత్పత్తి మొదలైన విషయాల్లో కూడ శ్రద్ధచూపి ఆ రంగంలో తగు సౌకర్యాలను కల్పించి, ఎందరికో ఉపాధి కల్పన గావించారు. పువ్వులంటే మా నాన్నకు ఎంతో ఇష్టం. ప్రత్యేకంగా డేలియా జాతి పువ్వులంటే వారికి అభిమానం. ఈ పువ్వుల తోట పెంపకాన్ని వారెంతో ప్రోత్సహించారు. ఇప్పుడు వారు నిర్వహిస్తున్నట్టి ఉన్నత పదవులు, బాధ్యతలు,



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

నిర్విరామంగా సాగిస్తున్న ప్రయాణాలు, అందుకుంటున్న సన్మానాలు, చేస్తున్న ప్రసంగాలు చూస్తుంటే యువకులమైన మాకే ఆశ్చర్యం కలుగుతుంది. పనుల వొత్తిడి కొంత తగ్గించాలని, హాజరు కావలసిన మీటింగుల వివరాలు, చూడవలసిన వ్యక్తుల పట్టికలు, తదితర రికార్డు అంతా దినము వారీగా వ్రాసి ఉంచినా సరే, వారికి తృప్తి ఉండదు. ఆనాటి కార్యక్రమం ముగిసిన తరువాత ఎంత రాత్రి అయినా సరే నిద్రపోయేముందు ఈ వివరాలన్నీ స్వయంగా చూసి, మాతో మాట్లాడి కాని పడుకోరు. ఇంత ఓపిక, ఇంత చేవ ఎట్లా వచ్చిందో అని అనిపిస్తుంది.

మా నాన్న సూక్ష్మగ్రాహి అని మాకు తెలుసు. అయినా ఎదుటివారితో, వారెవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా సరే, ఏ అరమరికలు లేకుండా హృదయం విప్పి స్నేహితులతో మాట్లాడినట్లే వివరాలన్నీ మాట్లాడుతారు. అప్పుడు మేం "అయ్యో! ఏమిటి మా నాన్నగారు ? రాజకీయాల్లో కూడ దాపరికం లేదు" అని అనుకుంటాం. కాని, విచిత్రంగా సూటిగా ఎదుటివారితో ప్రవర్తించే ఈ విధానమే మేలు చేకూరుస్తుంది.

మా నాయనగారు ఎం. బి. బి. ఎస్. డాక్టరు డిగ్రీ పొంది, ఈ అధునాతన యుగంలో నవీన భావాలతో ఉన్నా కూడా వారికి కొన్ని నమ్మకాలున్నాయి. మా చెల్లె అంటే వారికి శుభశకునం అని నమ్మకం. అట్లే ఆరవ అంకె వారికి అచ్చివచ్చిన సంఖ్య.

## మానవత్వాన్ని మరిచిపోరు

మా ఇంట్లో కులతత్వాల పట్టింపు లేదు. లేదని కేవలం ఉపన్యాస వేదికలపై చెప్పే విషయం కాదు. మా శశి వర్ణాంతర వివాహం చేసుకున్నాడు. అంతేకాదు, తెలంగాణా ఉద్యమం ముమ్మరంగా సాగిన కొంతకాలానికి ఈ పెళ్ళి జరిగింది. అప్పుడు మా నాయన ప్రాంతీయ భేదాన్ని పాటించి అడ్డు చెప్పలేదు. దానివల్ల ఆయన విశాల హృదయం అవగత మవుతుంది. ఒక తప్పును ప్రతిఘటించి అన్యాయాన్ని ఎదుర్కొంటారే కాని మానవతను మరచిపోరు. ప్రాంతీయత సమస్యా పరిష్కారము వరకే. అందరికీ సమానమైన హక్కులు, అవకాశాలు లభించాలి అన్నంత వరకే కాని, ఈ విషయం మమతలను తెంపివేసి బాంధవ్యాలను చెడగొట్టేందుకు కాదని రుజువు చేశారు.

ఇట్లా మా నాన్నను గూర్చి చెప్పాలి అంటే ఒక పెద్ద గ్రంథం వ్రాయవచ్చు. కాని, ఉచితం కాదేమో అని భయం. మా నాన్నగారు డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో ఈ రెండు మాటలు వ్రాసే భాగ్యం కలిగింది. వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాదులను ఇచ్చి కాపాడవలెనని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం.

---

మిత్ర శత్రు భావ మిసుమంతయులేదు,
ప్రజ్ఞననుసరించి పదవులొసగు,
పనియె దైవమంచు ప్రవచించి పనిచేయు,
సఖ్యసిద్ధు డాంధ్ర ముఖ్యమంత్రి !

— బోయిభీమన్న



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# గంగా గోదావరీ సంగమం

సి. నారాయణరెడ్డి

కవిత కాదు కాదిది, తెల్ల
కాగితంలాంటి వాస్తవికత.
ఆ మధ్య జరిగిన ఒక ఘటన
అక్షరాలుగా పొదిగిన ఈ రచన.

స్వరిస్తున్నది ఒక గళం ధీరంగా
శిరమూపుతున్నది సదస్సు ఉదారంగా
"ఎన్నాళ్ళు కీర్తిస్తారు మీరు
గంగా యమునల సంగమాన్ని
ఎప్పుడైనా తలచుకున్నారా
గోదావరినీ కృష్ణవేణినీ.

కలపండి ఆ గోదావరిని
గంగాభవానితో.
పలకండి విభిన్న భారతిని
పరమైక్యవాణితో."

అది—మీరట్ యూనివర్శిటీలో
ఉదయించిన అపూర్వఘట్టం.
అందుకుంటున్నాను నేనప్పుడు
అవనతాత్మతో డి. లిట్. పట్టం.

ఇంతకూ ఆ స్వర మెవరిది ?
చెప్పనా ? మన చెన్నారెడ్డిది.
ఒళ్ళంతా విద్యుదావేశం
వెల్లివిరిసే జలపాతానిది.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




F
R
O
M

# ELICO PRIVATE LTD.

**C–17, Industrial Estate - Sanat Nagar,**

**HYDERABAD - 500 018**

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

*With the Best Compliments from*

Grams : "COROMANDEL" Phone : 77122

# COROMANDEL WINE CORPORATION

**27-12-50, Ali Baig Street – P. B. No. 382**

**GOVERNORPET :: VIJAYAWADA-520 002**

*Managing Partner :*

P. HANUMANTHA RAO

***Distributors :***

ARLEM BREWERIES LTD., GOA

MC DOWELL & CO., ROYAL RESERVE WHISKY.

## APIDC MAKES GROWING GREAT IN ANDHRA PRADESH

APIDC pioneered the concept of Joint Ventures, blazing a new trial, now followed all over the country.

APIDC acts as a Special Instrument for Planned Industrialisation of the State.

APIDC renders financial assistance by way of :

* Participation in equity and preference share capital
* Underwriting of new issues
* Underwriting debentures, and debenture stock
* Providing financial assistance under IDBI refinance scheme

All this has resulted in a major break-through in industrialisation.

* Promoted 162 large and medium units
* 89 units are in production
* Set up 46 Joint Ventures
* 70 Industrial units are in Backward areas of the state
* Generated Rs. 485 crores of industrial investment and employment to 1,56,000 persons.

SETTING THE PACE FOR THE NATION'S PROGRESS

# Andhra Pradesh Industrial Development Corporation Ltd.

**Parisrama Bhavanam, Fateh Maidan Road, HYDERABAD-500 029**

**S. R. Ramamurthy, I. A. S.,** *Chairman.*

**K. Jayabharath Reddy, I. A. S.,** *Dy. Chairman & Mg. Director*

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

With

Best

Compliments

FROM

# Biological Evans Private Ltd.

18/1 and 18/3, Azamabad,

HYDERABAD-500 020

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# ELICO PVT LTD.

**B-90 Sanatagar I E Extn**

**HYDERABAD - 500 018**

*Manufacturers of :*

pH Meters - Laboratory, Portable, Industrial, Digital & Expanded Scale, Filter Colorimeters, Spectrocolorimeters, Spectrophotometers, Flame-photometers, Water Quality Analyser, D. C. Recording Polarograph, Conductivity Bridges, Dissolved Oxygen Analyser, Ion Meter, Mhos pH Meter, Reflectance Meter, Nephelometer, Hb Meter, Chloridemeter, Enzymeter, Laboratory & Industrial Recorders, Hydraulic Test Equipments. D. C. Earth Resistivity Meter, pH Electrodes, Ion Electrodes, Conductivity Cells, Professional Grade Switches.


CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

With
BEST
COMPLIMENTS

FROM

# Suchitra Electronics Pvt. Ltd.,

**6-3-1100-5, Rajabhavan Road, Somajiguda,**

**HYDERABAD.**

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

మన ప్రియతమ ముఖ్యమంత్రి షష్టిపూర్తి సందర్భమున

మా శుభాకాంక్షలు !

వ్యవసాయమునకు కావలసిన ఆర్థిక సహాయాన్ని మా బ్యాంక్ దీర్ఘకాలిక ఋణాలనిచ్చి
రైతాంగాన్ని ఆదుకొనుచున్నది.
మా బ్యాంక్ చిన్నతరహా పరిశ్రమలకు, గ్రామీణ కుటీర పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ
వెనుకబడిన కులాలవారికి సహాయపడుచున్నది.

'సేఫ్‌డిపాజిట్ లాకర్స్' సదుపాయం కలదు

మీ బ్యాంకింగ్ అవసరాలన్నింటికీ సంప్రదించండి :

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పోష్టు బాక్సు నెం. 2 - తాడేపల్లిగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

---

మన ప్రియతమ ముఖ్యమంత్రి
డాక్టరు చెన్నారెడ్డి షష్టిపూర్త్యుత్సవాల సందర్భమున
మా హృదయపూర్వక నమస్సుమాంజలులు !!

## కమలా ఏజన్సీస్

హోల్‌సేల్ అండ్ రిటైల్ డీలర్సు

మావద్ద అన్నిరకముల సైకిళ్ళు మరియు
వాటి విడిభాగాలు సరసమైన ధరలకు లభించును.

ప్రొప్రయిటరు : ఎస్. ఎస్. రెడ్డి

మార్టేరు

ప. గో. జిల్లా - ఆంధ్రప్రదేశ్

---

మన ప్రియతమ ముఖ్యమంత్రి
డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారి
61వ జన్మదినోత్సవ శుభసమయాన
వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

పచ్చిపులుసు సత్యన్నారాయణ

సెక్రటరీ

ఏలూరు

గోసంరక్షణ సమితి

అధ్యక్షులు

భారత్ సేవక్ సమాజ్

ఏలూరు

Ex. మున్సిపల్ కౌన్సిలర్

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



Riding a horse !

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




At Sri Satyanarayana Swamy Temple, Annavaram

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




With his Colleagues in the first popular Government of Hyderabad (March 6, 1952)

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




With Sri Asoka Mehta, Swami Ramananda Thirtha and others

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




With President Rajendra Prasad

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



With President Radhakrishnan

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# తేజశ్శిఖరాలు

జె. బాపురెడ్డి

అరవై వసంతాలు
చిరునవ్వులై విరిసిన
విచిత్ర జీవిత బృందావనంలో
విహరించే గోపాలుడు
గోదావరీ యమునా తీరాలలో
కల్యాణ వేణుగానలోలుడు
పసిబాలుడు
షష్టిపూర్తి చేసుకుంటున్నాడట
చూచివద్దాం రండి—

సీఃపుర సవిత్రి కన్న
ఈ చిన్నారి చెన్నారెడ్డికి
సమస్యలతో ఆడుకొనే
అల్లరి పిల్లవానికి
అఖిలాంధ్ర నాయకుడైన
ఆనందవర్ధనునికి
అప్పుడే అరవై నిండాయంటే
ఆశ్చర్యంగా ఉంది కదూ !

అదుగో !
అనంతత్వ తత్వ తారాపథంలోనికి
ఆలోచనా రాడారులు విసిరే
ఆయన నిర్నిద్ర
చకచ్చకిత చంచన్నయనాలలో
భారతి వికచాళయాలు భాసిస్తున్నవి
భవిష్యత్తు గరత్తులు ప్రచలిస్తున్నవి—
సూటిగా చూసే ఆ ముక్కుమీద
మొక్కవోని మేటి మేధాశక్తి
విద్యుద్విన్యాసం చేస్తుంటే
చిద్విలాస శివతాండవం ఆడుతుంటే
పాలనా యంత్ర మత్తేభం
వేగాన్ని పుంజుకుంటున్నది
సోమరితనం శివశివా అంటూ
కిటికీ దూకి పారిపోతున్నది
తాబేలు కాబోలు అనుకున్న ప్రగతి
కుందేలులా ముందుకు సాగుతున్నది.
కరుడుకట్టిన పేదల బ్రతుకుల్లో
గంగాదులు ద్రవిస్తున్నవి—

శ్రీరామ రామ రామాక్షర
శ్రీకార ఓంకార స్వనాలు
ఆయన ఉచ్ఛ్వాస నిశ్వాసల్లో
ఉయ్యాల లూగుతున్నవి—
నరలోకపు పొదుల్లో నుంచి
సురలోకపు పందిళ్ళపైకి
అలవోకగా తీగలు సాచుతున్నవి
ఆయన నిసర్గ భావనాలతలు

అటు చూడండి
ఆయన అరచేతుల్లో ఆడుకునే
రజతాంచల రక్షాదండం
అశేష పీడిత జనవాటికి
అభయకోదండం వలె లేదా !
నేటికి, ఏనాటికి, ముమ్మాటికి
జలచర, భూచర, ఖేచర కోటికి
అది త్రివిక్రమ త్రికాలదండం కాదా !

ఎదుటివాని ఎంతటి విషాన్నైనా విరిచి
అమృతంగా మార్చగలిగే
ఓషధుల్లాంటి ఆయన పెదవులపై
ఆకలికి అన్నంపెట్టే
అమ్మలాంటి అమాయిక దరహాసం
అవలోకించారా!

అరవై రంగుల సింగిణుల వెనుక
అనుభూతుల్ని నెమరువేసే
ఆయన బుద్ధాత్మక
శిరశ్శితాచల తేజశ్శిఖరాలమీద
చల్లండి—అభినందన చందనపింజాలు
చల్లండి—అహం బ్రహ్మాస్మి అంటూ
అక్షరాక్షతల పుంజాలు.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# తెలుగు వారి తేజశ్శిఖరం

డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం
(హైదరాబాదు)

(డాక్టరు చెన్నారెడ్డిగారి 61 వ జన్మదినోత్సవ సందర్భంలో జరిపిన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి రు. 1,116/-లు పొందిన వ్యాసం.)

'సహేతుకంగా ఆలోచించటం, సముచిత నిర్ణయాలు తీసుకోవటం ఉత్తమ నాయకుని లక్షణాలంటాడు టాసిటస్ మహాశయుడు. ఈ సూక్తి అక్షరాలా వర్తిస్తుంది మన ప్రియతమ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు అయిన డా॥ మర్రి చెన్నారెడ్డిగారి పట్ల. డా॥ రెడ్డిగారు ఉత్తమ వైద్యుడుగా కీర్తికెక్కినా రాజకీయ జీవితాన్నే ఎన్నుకొన్నారు. ఈ రెండింటిలో ఏది ముందు ఎదలో ప్రవేశించిందని అడిగితే రాజకీయమే ముందని రెడ్డిగారు పేర్కొన్నారు. అది నిజమనీ, సముచితమనీ చరిత్ర నిరూపిస్తోంది. నిరంకుశ పాలనలో దమననీతికి పాలైన దరిద్ర ప్రజానీకం చెన్నారెడ్డిగారి బాలహృదయంలో బడబానలాన్ని ప్రకోపింప చేసింది. సముద్రమంత సహజ వేదనను సానుభూతితో సందర్శించారు. 'నిజంగానే నిఖిలలోకం నిండు హర్షం వహిస్తుందా?' అన్న కవి వలె ఈ రాజకీయ రవి ఆవేదన పడ్డాడు. సమాజమూ - తానూ ఈ రెండిట్లో ఏది ముందు? అన్న ప్రశ్న ఉదయించింది. ముందు సమాజమని వారిలోని నాయకాత్మ నినదించింది. వృత్తికోసం వైద్యం చదివినా, ప్రవృత్తికి ప్రాధాన్యమిచ్చి ప్రజాసేవ కంకితమైనారు రెడ్డిగారు. తనకంటె సమాజం ముఖ్యమని ముందుకు నడిచే ధీరుడే ప్రజానాయకుడు!

## యువసేనాని

కథను ముందుకు సాగించేవాడే సమర్థుడైన నాయకుడంటారు లక్షణవేత్తలు. రెడ్డిగారు ప్రజానాయకులు; కథ, ప్రజల కథ అలనాడు నిజాం నిరంకుశ పాలనలో స్వాతంత్ర్యాన్ని కోల్పోయిన ప్రజల కథ ఒక విషాద గాథ. దాన్ని రెడ్డిగారు విజయ గాథగా మార్చారు. ప్రజావీర సమరంతో, చదువురాని జనానికి గ్రంథాలయాన్ని కల్పించి, చీకటిలోనుంచి వెలుగు వాటికలోనికి నడిపించారు; మాట తడబడే యువతరానికి ధర్మ మంత్రాన్ని చెప్పి, వారి మాటలో వాడిని, వేడిని, ధాటిని, వేగాన్ని సృష్టించారు. ఆవేశంతో అడుగు ముందుకు వేసి, ఆలోచనతో దాన్ని నిలువద్రొక్కుకునే నీటుదనాన్ని నేర్పారు. దేశం తనకోసం పిలుస్తుంటే పిడివాదాలతో ముఠాలను కల్పించుకొని కార్యాచరణలో జాగుచేసే జాడ్యాన్ని నిరసించే నినాద మిచ్చారు. పార్టీల కన్న ప్రజలు ముఖ్యమనే ప్రవృత్తిని ప్రజాసేవకులకు ప్రబోధించారు. విభిన్న దృక్పథాల మధ్య సమన్వయం సాధించి సత్యాగ్రహ మార్గంలో స్వాతంత్ర్యం వైపు పురోగమించాలని దేశనాయకుల మధ్య తలలోనాల్కగా మంతనాలు సాగించారు; ప్రజాప్రతినిధిగా, కర్షక బంధువుగా, పత్రికా సంపాదకుడుగా తన



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

గొంతును విజయశంఖంలా దేశానికి వినిపించారు. తెలంగాణా విముక్తి పోరాటంలో యువ కాంగ్రెస్ రెడ్డిగారి కనుసన్నల్లో కదలించి, సీమల్లో నిలిచి ప్రజలకు ధైర్యం చెప్పించి, ప్రజలను దోచుకొనే స్వార్థశక్తులకు సింహగర్జనగా రెడ్డిగారి కంఠంలో మ్రోగింది. పోలీసు చర్య జరిగేదాకా పొలిమేరల్లో పెద్దపులిగా గర్జించింది. హైదరాబాదు స్వాతంత్ర్యం తెలంగాణా వీర నాయకుల వీరసమరానికి వెలుగు నెత్తిన విజయం. ఆ వీరనాయకుల్లో డా॥ చెన్నా రెడ్డి గారు అగ్రశ్రేణిలో నిలిచే యువసేనాని.

## అలసటలేని అభ్యుదయశీలి

వజ్రసంకల్పం, కార్యాలోచన దక్షత, కార్యాచరణ సామర్థ్యం, బహుభాషా పాండిత్యం, శక్తిమంతంగా చెప్పే ఉక్తిపాటవం, చెప్పింది చేసందాకా నిద్రపోని జాగృతి, అనంతరం అభ్యుదయాన్ని దర్శింపగల్గే భావుకత, భవిష్యత్తును వాక్కుల్లో పలికింపగలిగే అంతర్వాణి, పరిస్థితులు పిలిస్తే ఉద్యమరూపంగా కార్యాన్ని రూపొందింపగలిగే ప్రజా సమీకరణ శక్తి, శాంతికోసం సమరాన్ని సైతం సమన్వయ సాధనంగా మలచుకొనే నేర్పు, పరిపాలనా పాటవం, పండిన మానవతాదృక్పథం, మానవయత్నం. దైవాను గ్రహితమని విశ్వసించే వివేకం, మంటలో సైతం మంచినే గ్రహించే నిర్మాణ దృక్పథం — ఇవన్నీ కలిసి డా॥ చెన్నా రెడ్డి గారికి సమగ్ర నాయకత్వ విస్ఫూర్తిని వెలార్చాయి. ప్రొవిజనల్ పార్లమెంట్ సభ్యుడుగా రెడ్డిగారు చేసిన ఉపజ్ఞాయుతమైన ఉపన్యాసాలు వారికి భారతనాయక శ్రేణిలో బలమైన స్థానాన్ని కల్పించాయి. గాంధీగారి ఉపదేశంలోని ఊపిరి, జవహర్ ప్రోత్సాహంలోని ఊనిక, వల్లభాయ్ పటేల్ వ్యవహారదక్షతలోని ఉపజ్ఞ, కిద్వాయ్ క్రియాశీలంలోని కీలకం రెడ్డిగారిలోని అంతర్వ్యక్తికి అఖిలభారత స్థాయిని ఆవరించుకునే అనంతశక్తిని ప్రసాదించాయి. హైదరాబాదు రాష్ట్రమంత్రిగా వ్యవసాయ-ఆహారార్థిక రంగాలలో వారు ప్రవేశపెట్టిన ప్రయోగాలు సీమలుదాటి చిరకీర్తి నార్జించి పెట్టాయి. కేంద్ర మంత్రిగా ఉక్కు-పరిశ్రమ కిచ్చిన క్రొత్త ఊపిరి, భారతదేశ భౌతికాభ్యుదయానికి పదికాలాల పంటగా పరిణమించింది. డా॥ రెడ్డిగారు స్వయంగా ప్రతిభావంతులు. పట్టిన ప్రతిదాన్నీ బంగారం చేసే పరసువేది. ఆయన యెదుట ఏ సమస్యా నిద్రపోదు; లేచి నిలువబడి కొన్ని శతాబ్దాల భవిష్యత్తును ప్రణాళికగా ప్రకటిస్తుంది. నాయకుడు నిలిచేది కూర్చున్న గద్దెవల్ల కాదు; కదలకుండా కాళ్ళ క్రింద నిలిచే స్థిరమైన భూమికవల్ల. అందువల్లనే డా॥ చెన్నా రెడ్డిగారు మంత్రిగా అధికారంలో ఉన్నప్పుడే వెలిగి ఊరుకోలేదు. బయట ఉండి కూడా భళీ అనిపించుకున్నారు. ఆయన పదవుల్ని చూచి పరుగెత్తలేదు; ఆయన పయనిస్తుంటే పదవులు సదుపాయాలుగా కలిసి వస్తుండేవి.

## ఉన్నత వ్యక్తిత్వం - ఉజ్జ్వల భవిష్యత్తు

ఇంట గెలిచి రచ్చగెలిచే నాయకులు ఆంధ్రుల్లో అధిక సంఖ్యలో లేరు. ఉన్న పరిమిత నాయకుల్లో పదికాలాలపాటు చరిత్రను సృష్టించగలవారు కొంతమందే ఉన్నారు. అటువంటి వారిలో రెడ్డిగారొకరని అందరూ అంగీకరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ రాజ్యపాల్‌గా రెడ్డిగారు ఉత్తర దక్షిణాల సౌజన్య సేతువని ప్రశస్తి నార్జించారు. దానివల్ల రాజకీయ



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

రంగంలో ఆంధ్రులకు ఆచార్య పీఠాలు దక్కాయి. అఖిలభారత దర్శనంతో, దేశసమైక్య సంభావనతో చెన్నారే డా॥ చెన్నారెడ్డిగారు మనరాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలచేత ఎన్నుకోబడినారు. అందువల్ల దేశమంతా మన ప్రదేశం వైపు ఆసక్తిగా చూస్తోంది. ఆయన చేసే ప్రతిమార్పూ, సత్వర కార్యాచరణ సూత్రంతో వారు సాగించే ప్రణాళికల రూపూ ప్రదేశంలో ప్రయోగం చేస్తున్న దేశాభ్యుదయ దీక్షా సూత్రాలుగా విజ్ఞుల చేత వివేచింపబడుతున్నాయి. నాయకుని ఎత్తునుబట్టి నడిచే దూరం లెక్కించవచ్చు!

## నాయకుడంటే ప్రజల నాలుక

డా॥ రెడ్డిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. దేశాభ్యుదయం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిమీదా, వెనుకబడిన వర్గాల ముందడుగు మీదా ఆధారపడి ఉంటని రెడ్డిగారి రాజకీయ దర్శనం. ఆయన సాగించిన అలనాటి ప్రాంతీయ ఉద్యమంలో కూడా ప్రాణంగా నిలిచిన పరమార్థమదే. అదే భారత రంగంమీద ప్రత్యక్షమైతే విశాల వివేచనంగా వెలుగొందుతుంది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ లో సమైక్యభావం సహజీవన శీలంగా పెంపొందాలంటే భావ సమైక్యం బలాన్ని పుంజుకోవాలి. భావానికి బలమిచ్చేది ఆర్థిక సమానత్వం. ఆకలితో ప్రజలు ఆదర్శాలు సాధించలేరు. దాన్ని తొలగించాలంటే ఎండిన డొక్కలు పండుగ చేసుకోవాలి. బలహీన వర్గాలు బలపడాలి. వారి పాలిక పరిపాలనా సూత్రం అదే. ఆ పాదులోనుండి లతలుగా పూస్తున్నాయి వారి ప్రజాసేవా ప్రణాళికలు. పరిపాలన ప్రజల దగ్గరకి వస్తోంది. ప్రజలు - ముఖ్యంగా బలహీన వర్గాలవారు - పరిపాలనలో పెక్కురంగాల్లో ఎక్కువగా ప్రవేశిస్తున్నారు. వీరు తమ సమస్యల పరిష్కారానికి తగినట్లు తామే కార్యక్రమాలను రూపొందించుకొనే యత్నాలు చేస్తున్నారు. జాప్యం జరిగితే ఫిర్యాదు చేసుకోవచ్చు. ఫిర్యాదుకు బాధ్యతాయుతమైన సమాధానం చెప్పేబాధ్యత గుర్తింపబడుతోంది. ప్రభుత్వం తమమధ్య ఉన్నది; తమతో మాట్లాడుతోంది అనే సామాజిక స్పృహ డా॥ రెడ్డిగారు తమ పదినెల్ల ప్రభుత్వ సారథ్యంలో అప్పుడే కలిగించారు. నాయకుడంటే ప్రజలనాలుక. ఆయన పలుకు ప్రజల హృదయాల ప్రతిధ్వని. పాలితులూ ప్రజలే అయితే - వారు అలా భావిస్తే ఒకరు శాసించేదేమిటి? మరొకరు ఆశించేదేమిటి? ప్రజల ఆశలే ప్రభుత్వ శాసనాలుగా మారాలి. పరిపాలన రెండు చేతులు కలిసి చేసే పనిగా సాగాలి-అంటున్నారు డా॥ రెడ్డిగారు. వ్యవస్థ శరీరం - అటు నాయకులూ, ఇటు ప్రజలూ రెండు రెక్కలు. ఆ రెక్కలు కష్టించే ఫలసాయమే రాష్ట్ర జీవనసారం.

## ఉత్సవాల్లో జనశక్తి ఉన్మీలనం


డా॥ చెన్నారెడ్డిగారు షష్టిపూర్తి మహోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రజలు దానిని వేడుకలుగా సాగిస్తున్నారు. మత సామరస్యంతో అందులో పాల్గొంటున్నారు. షష్టిపూర్తి మతవిశ్వాసానికి సంబంధించింది. మతం మనిషిని వేరు చేసే భేద సూత్రంకాదు. మానవతను గౌరవించే మహోన్నత సంస్కారం. ఇందులో భౌతిక దృక్పథంలో మిళితమైన ఆధ్యాత్మిక తత్వం ఉంది. జాతి సంస్కారంలో కూడా ఈ రెండూ సమంగా అభివృద్ధి చెందాలని డా॥ రెడ్డిగారి భావన! ఉత్సవాల్లోనుంచి జనశక్తి ఉన్మీలితం కావాలి!



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

## వ్యక్తి నుండి శక్తి


నాయకుడు ఎంత వ్యక్తిమో అంత శక్తి! అతడు సమాజాన్ని స్వార్థంవైపు నడిపిస్తే, శక్తి వ్యక్తి నిష్టమై నిర్వీర్యమాతుంది. వ్యక్తిని సమాజాయత్తం చేసి, సమిష్టి శక్తిని ప్రజ్వలింపచేయగలిగితే అదిసామూహిక చైతన్యంగా దేశాభ్యుదయ సాధనమాతుంది. డా॥ రెడ్డిగారు తాను వ్యక్తిగా పొందేదానికన్న తన ఆదర్శాలనే శక్తిగా వ్యాపించాలని కృషి చేస్తున్నవారు. నాయకుణ్ని వ్యక్తిగా కంటె ఒక దృక్పథంగా, ఒక నూత్నచైతన్యంగా ఒక అభ్యుదయ పథంగా భావించి ప్రజలు అనుసరిస్తే భౌతికమైన వ్యక్తి ఆరాధనకంటె, జాతీయమైన ఒక జాగృతిని సాధింపగలరని వారి ఆశయం! ఆ ఆశయ సాధనకై భగవంతుడు వారికి ఆయురారోగ్యైశ్వర్యాలను ప్రసాదించి, అభ్యుదయపథంలో ఆదర్శనాయకుడుగా రూపొందింపజేసి, చెన్నారెడ్డి అంటే ఒక తేజశ్శిఖరమనే చిరకీర్తిని గడించే అవకాశాన్ని కలిగించాలని మనసారా ప్రార్థిస్తున్నాను.





CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# 5-2-79వ తేదీన జరిగిన షష్ఠిపూర్తోత్సవాల దృశ్యాలు



← రాష్ట్ర ఇందిరాకాంగ్రెస్ అధ్యక్షులు
శ్రీ ఎమ్. ఎ. అజీజ్‌గారికి
మెమెంటో అందజేస్తున్న శ్రీ మూర్తిరాజుగారు

లోకబాంధవుడు శ్రీ సూర్యభగవానుని, శ్రీ బాలా
త్రిపురసుందరీదేవి ఆలయాలకు శంఖుస్థాపన
చేస్తున్న ముఖ్యమంత్రి దంపతులు →





← శ్రీమతి సావిత్రీ చెన్నారెడ్డిగారికి
పూలమాల అందజేస్తున్న శ్రీ మూర్తిరాజుగారు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

# నవనీతమైన మనస్సు

శ్రీమతి ఎస్. కమల
(తణుకు, పశ్చిమగోదావరిజిల్లా)

(డాక్టరు చెన్నారెడ్డిగారి 61 వ జన్మదినోత్సవ సందర్భంలో జరిపిన వ్యాసరచన పోటీలలో రు. 558/–లు రెండవ బహుమతిపొందిన వ్యాసం.)

"నిండుమనంబు - నవ్య నవనీత సమానము;
పల్కు- దారుణాఖండల శస్త్రతుల్యము," ........

మాట కటువుగా, వజ్రాయుధంలా- ఉన్నా, మనస్సు మాత్రం నవనీతంలా గుంటుంది.

ఈ మాటలు డాక్టరు చెన్నారెడ్డిగారి పట్ల అక్షరాలా నిజమని చెప్పకతప్పదు.

ఆయనలోని సౌజన్యత. ఆవేశము, ఆలోచన, కార్యదీక్ష, త్యాగశక్తి ఎంతో ఆదర్శప్రాయ మైనవి. ఇన్ని మహత్తర ఆశయాలను తనలో నింపుకున్న డాక్టరు చెన్నారెడ్డిగారి పలుకు వజ్రాయుధంగా ఉంటే మాత్రం తప్పేమిటి? ఆయనలోని వజ్ర సంకల్పానికి మారురూపం వజ్రాయుధం వంటి పలుకు.

నాయకుడు తన అనుయాయులను ఆదేశించి అభ్యుదయపథం వైపుకు తీసుకొని పోవటానికి అవసరమైనదే ఈ కటువైన పలుకు.

అందుకే ఈనాడు డాక్టరు చెన్నారెడ్డిగారు ఒక మహా నాయకుడుగా మన అందరి ఆదరాభిమానాలను చూరగొన గల్గుతున్నారు.

ఇది చరిత్ర ఋజువు చేసిన సత్యం.

ఈ సందర్భంలో మరొక నగ్నసత్యాన్ని కూడా బయటపెట్టక తప్పదు.

శ్రీ చెన్నారెడ్డిగారు నిర్మొగమాటి. ధైర్యశాలి. తర్వాత జరిగే పర్యవసానం ఏమైనా ముందు తన మనసులోని మాట నిర్భయంగా ప్రకటించే వ్యక్తి శ్రీ చెన్నారెడ్డి గారు. అందుచేత వీరిని తమ ప్రత్యర్థులు తరచు అపార్థం చేసుకొంటూ ఉంటారు. నిజానికి ఇట్టివారే చరిత్రను సృష్టించిన వ్యక్తులు. పిరికివారు మాత్రం ఎన్నడూ చరిత్రను సృష్టించలేరు. పిరికివారు ప్రతిరోజు చనిపోతూనే ఉంటారు. పిరికివారిని గురించి మహాకవి షేక్స్పియర్ ఇలా అన్నారు:

"Cowards die many t.mes before their deaths
The valiant never taste of death _ but once."

'ధైర్య సాహసాలే లక్ష్మీప్రదం' అన్నట్లు డాక్టరు చెన్నారెడ్డిగారి ధైర్యసాహసాలే వారికి శ్రీరామరక్షగా నిలబడ్డాయి. అందుకే వారికి మా వందనాలు.



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



సభా ప్రారంభకులు
శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ,
ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మూర్తిరాజు,
ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి→



←భోజనానంతరం విశ్రాంతి తీసుకుంటున్న
గౌ॥ ముఖ్యమంత్రి తదితరులు



కళాత్మకంగా నిర్మించిన షష్ఠిపూర్తోత్సవాల వేదిక
నుండి 50 వేల మంది అశేష ప్రజానీకాన్నుద్దేశించి
ప్రసంగిస్తున్న గౌ॥ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి,
జిల్లా కలెక్టరు శ్రీ నారాయణరావు, శాసనసభ్యులు,
జిల్లాలో ఇందిరా కాంగ్రెస్ నాయకులు→

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

For Packaging Perfect like a Coconut Insist on

## 'COCONUT BRAND'

Quality Packing Materials

*Manufactured by :*

Grams : (PACKOPACKS)

Phone : 269586 (2 Lines)

Telex : 0155 – 372 'PACKOPACKS'

## M/s. PROGRESSIVE PACKAGING PRIVATE LTD.

**Lux – 2, Industrial Estate**

**Sanathnagar, HYDERABAD-500 018 A. P.**

*With Best Compliments*

## REKHA CORPORATION

**Journalists Building, Fateh Maidan,**

**Opp. Nizam College, HYDERABAD-500001**

Grams : 'RECOP'

Phone : 33661, 33067

*Branch Office :* **Innispet, RAJAHMUNDRY.**

Phone : 5193

*Authorised Distributors :*

## CIBA GEIGY'S AGRO CHEMICALS

DIMECRON, NUVACRON, NUVAN, CUMAN

**MAY & BAKER'S AGROCHEMICALS, PLANOFIX.**

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




# NAGARJUNA STEELS LIMITED

(Makers of Cold Rolled Steel Strips)

*Regd. Office :*

**Nagarjuna Hills**

**Panjagutta**

**HYDERABAD-500 004**

**Phones : 35207 (3 lines)**

*Works :*


**PATANCHERU**

**Medak District.**

**Andhra Pradesh**

**Phone : 261211**

స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ–520 004.



With President Zakir Hussain

With the Acting President B. D. Jatti




CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



With President Sanjiva Reddy



With Shri Burgula Ramakrishna Rao, Chief Minister

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




Governor Bhimsen Sachar, administering oath of office and secretary, as Minister (1962)



Governor Sharada Mukherjee administering oath of office and secrecy as Chief Minister of Andhra Pradesh (March 6, 1978)

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




Being sworn in as Governor of Uttar Pradesh

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




Receiving Shri K. C. Abraham



With Dr. Sai Kumar



As Chancellor of the Universities in Uttar Pradesh

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



With Shri Devraj Urs



With Shri M. G. Ramachandran

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



In deep meditation



Enjoying breakfast

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



In discussion with the officials at the Secretariat



Burning the midnight candle in faithful discharge of his onerous responsibilities by the people
(*Photographs by* Peketti Sivaram)

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



With Prime Minister Lal Bahadur Shastri



With Prime Minister Morarji Desai




With Mrs. Indira Gandhi

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



Receiving Blessings from Deorea Baba

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



With Maa Anand Mai



With Sri Sri Sathya Sai Baba

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org









(*Courtesy:* Indian Express, Hyderabad)
(*Photographs by* G. Srinivasulu)

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org




With H. H. Sri Sri Sujayeendra Theertha Sri Paduluvaru—Peethadhipathi of Manthralaya



With Swami Chinmayananda

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



ఆహ్వానసంఘ అధ్యక్షులు
శ్రీ సిహెచ్.వి.పి. మూర్తిరాజు




సభాధ్యక్షులు
శ్రీ యం. ఎ. అజీజ్
(రాష్ట్ర కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు)



ముఖ్యమంత్రి
శ్రీ యం. చెన్నారెడ్డి
సన్మానితులు



సభాప్రారంభకులు
శ్రీ వీరమాచనేని
వెంకట నారాయణ
(ఆం.ప్ర.ప్రభుత్వ దేవాదాయశాఖామాత్యులు)



సావనీరు ఆవిష్కరణ
శ్రీ నాదెండ్ల భాస్కరరావు
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ
న్యాయశాఖామాత్యులు)

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org









CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



With H. H. Sri Sri Jagadguru Sankaracharya Maha Sannidhanamvaru



With H. H. Sri Sri Sannidhanamvaru of Sarada Peetham, Sringeri





పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో
డాక్టరు చెన్నారెడ్డిగారు



బహిరంగ సభలో ప్రసంగిస్తున్న
డాక్టరు చెన్నారెడ్డిగారు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



డాక్టరు చెన్నారెడ్డి దంపతులకు
పూర్ణకుంభంతో స్వాగతం



డాక్టరు చెన్నారెడ్డి దంపతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్
సెక్రటరీ శ్రీ ఐ. జె. నాయుడుగారి శుభాకాంక్షలు



డాక్టరు చెన్నారెడ్డి దంపతులతో రాజా శ్రీ వత్సవాయి
కృష్ణంరాజు బహదూర్, వారి కుమార్తె
శ్రీమతి విజయలక్ష్మి (ఎం. ఎల్. ఏ.) దంపతులు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



శ్రీశ్రీశ్రీ జగద్గురు శృంగేరి శంకరాచార్యులవారు, చిన్న స్వామివారు, ఉడిపి పీఠాధిపతులతో డాక్టరు చెన్నారెడ్డిగారు



శ్రీశ్రీశ్రీ జగద్గురు శృంగేరి శంకరాచార్యులవారితో చెన్నారెడ్డి దంపతులు



శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య స్వాములవారు (పుష్పగిరి పీఠాధిపతులు), శ్రీ సాయికుమార్ (షిర్డి సాయిబాబా శిష్యులు) లతో డాక్టరు చెన్నారెడ్డి దంపతులు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



డాక్టరు చెన్నారెడ్డిగారికి ఆచార్య ఎన్. జి. రంగాగారి అభినందనలు





ఆచార్య ఎన్. జి. రంగాగారితో డాక్టరు చెన్నారెడ్డి దంపతులు

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



డాక్టరు చెన్నారెడ్డిగారి



షష్టిపూర్తి మహోత్సవ



దృశ్యాలు



డాక్టరు చెన్నారెడ్డిగారు కుటుంబ సభ్యులతో



డాక్టరు చెన్నారెడ్డి దంపతులకు మంగళహారతులు



భోజనం చేస్తున్నప్పుడు కూడా ఆఫీసు కార్యకలాపాలే!

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారికి సినీనటుడు శ్రీ కృష్ణంరాజుగారి శుభాకాంక్షలు !



శ్రీ సి. హెచ్. వి. పి. మూర్తిరాజు, ఎం. ఎల్. ఎ.

ఆహ్వాన సంఘాధ్యక్షులు

డా॥ చెన్నారెడ్డి **61** వ జన్మదినోత్సవ సన్మాన సంఘము.

CSR Memorial Foundation
www.CSRMemorialFoundation.org



Dr. M. Channa Reddy